quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక

## విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.

తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476 క్విక్ టుడే తెలుగు దినపత్రిక www.quicktodaynews.com

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 200 | గురువారం, ఏప్రిల్ 12 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

### తెలంగాణలో కొన్నిచోట్ల

## ఈదురుగాలతో వర్షం



**హైదరాబాద్,(క్విక్ టుడే) :** ద్రోణికి తోడు తాజాగా ఆగ్నేయ రాజస్థాన్ ప్రాంతంలో కేంద్రీకృతమైన ఆవర్తనం నుండి మధ్య మహారాష్ట్ర,దక్షిణ కొంకణ్ మీదుగా కోస్తా కర్ణాటక ఉత్తర ప్రాంతాల వరకు సగటు సముద్ర మట్టానికి 1.5 కి. మీ. ఎత్తులో

మిగతా 4లో...



## మూడో విడత ఎన్నికలకు షెడ్యూల్ విడుదల!

**న్యూఢిల్లీ,(క్విక్ టుడే) :** మూడో విడత ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం గురువారం షెడ్యూల్ విడుదల చేసింది. కాగా దీనికి సంబంధించి గెజిట్ నోటిఫికేషన్‌ను నేడు విడుదల చేయనుంది. 2024 సార్వత్రిక ఎన్నికల

మిగతా 4లో...

## దేశవ్యాప్తంగా రంజాన్

# వేడుకలు

### ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లింలు

### హైదరాబాద్ మీరాలం దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు

**హైదరాబాద్(క్విక్ టుడే) :** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని దేశవ్యాప్తంగా ముస్లిం సోదరులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఢిల్లీ, హైదరాబాద్, తమిళనాడు, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, గుజరాత్ సహా పలు రాష్ట్రాల్లో ఉదయం నుంచే రంజాన్ సందడి కనిపించింది. ముస్లిం సోదరులు ఉదయం నుంచి ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. చిన్నా పెద్దా తేడాలేకుండా ఒకరికొకరు ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముస్లింల ప్రార్థనలకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా స్థానిక పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. పలు చోట్ల ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే రంజాన్ పండుగ వేడుకలు భాగ్యనగరంలో ఘనంగా నిర్వహించు కున్నారు. రంజాన్‌ను పురస్కరించుకుని చార్మినార్ మక్కా మసీదు వద్ద ముస్లిం సోదరులు ప్రార్థనల్లో పాల్గొన్నారు. పండుగ నేపథ్యంలో ఎలాంటి ఆటంకాలు జరుగకుండా చార్మినార్ పరిసర ప్రాంతాల్లో పోలీసులు పటిష్ట భద్రతా చర్యలు ఏర్పాటు చేశారు. చార్మినార్ వద్ద 200 మంది లా అండ్ ఆర్డర్, టాస్క్ ఫోర్స్ పోలీసులు భద్రతా విధుల్లో ఉన్నారు. చార్మినార్ పరిసరాలో ట్రాఫిక్ ఆంక్షలు, పలు ప్రాంతాల్లో ప్రత్యేక పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేశారు. అటు మీరాలం ఈద్గాలో సామూహిక ప్రార్థనలు చేపట్టారు. పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు ప్రార్థనల్లో పాల్గొన్నారు. అంతకు ముందు ఉదయం హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి మీరాలం ఈద్గా కు చేరుకుని.. అక్కడి భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. 10:30 గంటలకు ప్రార్థనలు ముగియనున్నాయి. బాంబ్ అండ్ డాగ్ స్క్వాడ్‌తో ముమ్మర తనిఖీలు నిర్వహించారు. మరోవైపు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లో పలు చోట్ల ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ముస్లిం సోదరుల ప్రార్థనల నేపథ్యంలో మీరాలంమండి ఈద్గా, మాసబ్‌ట్యాంక్ హాకీ గ్రౌండ్ పరిసరాల్లో ఉదయం 8 గంటల నుంచి 11:30 ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉండనున్నాయి. పురానాపూల్, కామాటిపురా, కిషన్‌బాగ్ వైపు నుంచి ఈద్గా వైపునకు వచ్చే వాహనాలను బహదూర్‌పురా క్రాస్‌రోడ్స్ వరకే అనుమతి ఇచ్చారు. ప్రార్థనలకు వచ్చే వారి వాహనాలను జూపార్క్ ఓపెన్ ప్లేస్‌లో పార్కింగ్ చేసుకోవాలని పోలీసులు సూచించారు. శివరాంపల్లి, దానమ్మ హట్స్ వైపునకు వచ్చే వాహనాలను దానమ్మహట్స్ క్రాస్‌రోడ్స్ వైపు వరకే వాహనాలకు అనుమతి ఇచ్చారు. వీరికి మోడరన్ సా మిల్, మీరాలం ఫిల్టర్ బెడ్, సూఫీ కార్స్ వద్ద పార్కింగ్ స్థలం కేటాయించారు. కాలాపత్తర్ వైపు నుంచి వచ్చే వాహనాలను మోచీ కాలనీ, బహదూర్‌పురా, శంషీర్‌గంజ్, నవాబ్ సాహెబ్‌కుంట వైపుకు మళ్లించనున్నారు.

మిగతా 4లో...









### స్థిరమైన ప్రభుత్వంతోనే

## అభివృద్ధిసాధ్యం

- ఉగ్రవాదం బలపడకుండా పదేళ్ళుగా కట్టడి
- రిషికేష్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ




**రిషికేష్,(క్విక్ టుడే) :** దేశంలో బలహీ న, అస్థిర ప్రభుత్వాలు ఉంటే శత్రు వులకు అవకాశంగా మారుతోందని ప్రధాని మోదీ గుర్తుచేశారు. ఉగ్రవా ద సామ్రాజ్యం బలపడుతోందని వివరించారు. ఈ సందర్భంగా విపక్షాలపై ప్రధాని మోదీ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.అలాంటి పరిస్థితి ఉండొద్దని పేర్కొన్నారు. గత యూపీఏ హయాంలో నెలకొన్న పరిస్థితులను గురించి మాట్లాడారు. తమ ప్రభుత్వం ఉగ్రవాదాన్ని కూకటి వేళ్లతో పేకలిస్తోందని స్పష్టం చేశారు. ఇంట్లో ఉన్న ఉగ్రవాదులను కూడా భద్రతా దళాలు హతమార్చాయని వివరించారు. ప్రధాని మోదీ గురువారం నాడు రిషికేష్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఆరు దశాబ్దాల తర్వాత జమ్ము కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు చేశామని ప్రధాని మోదీ వివరించారు.

మిగతా 4లో...

### ఎమ్మెల్సీ కవితకు

## మరో షాక్

### జైలులోనే అరెస్ట్ చేసిన సిబిఐ



**న్యూఢిల్లీ,(క్విక్ టుడే) :** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో తీహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరో షాక్ తగిలింది. మనీ లాండరింగ్ కు సంబంధించి ఈడీ కేసులో ఇప్పటికే ఆమె తీహార్ జైలులో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. తాజాగా, కవితను గురువారం ఈ కేసులో సీబీఐఅరెస్ట్ చేసింది. లిక్కర్ కేసుకు సంబంధించి కవితను ప్రశ్నించేందుకు సీబీఐ అధికారులు కోర్టును ఆశ్రయించగా.. న్యాయస్థానం అందుకు అనుమతి ఇచ్చింది. దీంతో ఈ నెల 6న కేంద్ర దర్యాప్తు సంస్థ ఆమెను ప్రశ్నించింది. ఇదే కేసులో గతంలో ఆమెను సీబీఐ ప్రశ్నించింది. తాజాగా, కవితను కస్టడీలోకి తీసుకుంటున్నట్లు ప్రకటించింది. లిక్కర్ స్కాం కేసులో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ తో కలిసి ఆమె కుట్రలు పన్నారని సీబీఐ ఆరోపించింది. ఈ క్రమంలో కవితను జ్యుడీషియల్ కస్టడీ నుంచి సీబీఐ హెడ్ క్వార్టర్స్ కు తరలించనున్నారు. మరోవైపు, కవిత రెగ్యులర్ పిటిషన్ పై ఈ నెల 16న విచారణ జరగనుండగా..

మిగతా 4లో...

### మద్దతు ధరలు..ఉద్యోగాల కల్పన

## ఏమయ్యింది

- రైతులు, నిరుద్యోగులకు ఏం సమాధానం చెబుతారు
- రాజస్థాన్ ఎన్నికల ప్రచారంలో మోడీకి రాహుల్ ప్రశ్నలు



**జైపూర్(క్విక్ టుడే) :** రైతులు తాము పండించిన పంటకు కనీస మద్దతు ధర అడుగుతుండగా.. యువత ఉద్యోగాల కోసం ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారని.. వారి ఆకాంక్షలు ఎప్పుడు నెరవేరుస్తారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రధాని మోదీని ప్రశ్నించారు. రాజస్థాన్ రాష్ట్రం బికనీర్‌లో గురువారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రాహుల్.. మోదీపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ధరల పెరుగుదలతో సామాన్యులు అరిగోసలు పడుతున్నారు. ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేసి ధరలు అదుపులోకి తేవాలని మహిళలు డిమాండ్ చేస్తు న్నా కేంద్రంలోని బీజేపీ పెద్దలు పట్టించు కోవట్లేదు. మరోవైపు రైతులు ఎంఎస్‌పీ కోసం డిమాం డ్ చేస్తుండగా.. మరోవైపు యువత ఉద్యోగాలు ఇవ్వం డి అని కోరుతున్నారు. వారి ఆకాంక్షలను కేంద్రం పట్టించుకోవట్లేదు. దేశంలో ప్రధానంగా ఉన్న నిరుద్యో గం, ద్రవ్యోల్బణం వంటి సమస్యలను మీడియా చూపించదు. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో రాజ్యాం గాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి. ప్రజాసంక్షేమా న్ని మరిచిని బీజేపీకి ఓటుతో బుద్ధి చెప్పాలి.ఇది వెనుకబడిన, దళితులు, గిరిజనులు, సాధారణ వర్గాల ప్రజల ఎన్నిక. దేశంలోని అతిపెద్ద మీడియా సంస్థల యజమానుల జాబితాలో వెనుకబడిన, గిరిజన, దళిత, మైనారిటీ వర్గాలకు

మిగతా 4లో...

## పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో సబ్బండ వర్గాలకు ప్రాధాన్యం

### పూలే జయంతి సందర్భంగా స్మరించుకున్న కెసిఆర్

### తెలంగాణ భవన్‌లో నివాళి అర్పించిన కెటిఆర్






**హైదరాబాద్,(క్విక్ టుడే) :** మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా ఆ మహనీయుని త్యాగాలను, సమసమాజ కార్యాచరణను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్మరించుకున్నారు. పదేండ్ల తమ పాలనలో సబ్బండ వర్గాల కోసం అమలుచేసిన కార్యక్రమాల వల్ల సామాజిక ప్రగతి కార్యాచరణకు దారితీసిందని గుర్తుచేసుకున్నారు. ఒకనాడు అల్ప దృష్టితో, నిర్లక్ష్య ధోరణులతో వెనుకబడిన సమాజంగా తెలంగాణ మారిందని చెప్పారు. ఉద్యమ కాలం నుంచి రగిలిన సబ్బండ వర్గాల చైతన్యం రాష్ట్రం ప్రగతి పథంలో ముందడుగు వేసిందన్నారు. ఈ మొత్తం క్రమంలో మహాత్మా పూలే స్ఫూర్తి ఇమిడి ఉందన్నారు. తమ పదేండ్ల పాలన కాలంలో అమలైన

మిగతా 4లో...

# మార్నింగ్ వాక్ తో ఆరోగ్య సమస్యలు దూరం

## మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి

### శాంతివనం పార్కులో వాకర్స్ తో సమావేశం



**పీర్జాదిగూడ, క్విక్ టుడే న్యూస్ :**
శాంతి వనం పార్కు మార్నింగ్ వాక్ లో పాల్గొన్న ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, టీపిసిసి ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి. అనంతరం రవి మాట్లాడుతూ మార్నింగ్ వాక్



చేయటం వలన ఎన్నో ఆరోగ్య సమస్యలు దరిచేరవని అన్నారు, మానసికంగా మరియు శారీరకంగా ఆరోగ్యవంతమైన జీవితం సాగించవచ్చని అన్నారు, కార్పొరేషన్ లో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించేందుకు వజ్రేష్ యాదవ్, సునీత మహేందర్ రెడ్డి, సహకారంతో సమస్యలను పరిష్కరించేలా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, బోడుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మద్దతు ధర చట్టం కోసం పోరాటాలకు సిద్ధం కావాలి

## రైతు సంఘం ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ

**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 11.(క్విక్ టుడే ) :** పార్లమెంటులో రైతాంగానికి మద్దతు ధర చట్టం చేయడంలో విఫలమైన బిజెపిని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కున్ రెడ్డి నాగిరెడ్డి,రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం పిలుపునిచ్చారు. గురువారం ఆల్ ఇండియా కిసాన్ సభ 89వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డాక్టర్స్ కాలనీ సిద్ధార్థ కాలేజ్ దగ్గర రైతు సంఘం జెండాను జిల్లా కార్యదర్శి నాగిరెడ్డి ,దొడ్డి కొమరయ్య భవన్ దగ్గర బండా శ్రీశైలం జండా ఆవిష్కరణలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1936 ఏప్రిల్ 11న ఆల్ ఇండియా కిసాన్ సభ ఏర్పడిందని అన్నారు జాతీయ ఉద్యమంలో భాగంగా ఆవిర్భవించిన ఏఐకేఎస్ ఒకవైపు బ్రిటిష్ సామ్రాజ్యావాదానికి వ్యతిరేకంగా పోరాడుతూనే మరోవైపు జమీందారులు జాగీర్దార్లు కు వ్యతిరేకంగా సంస్థానాలలో పోరాటాలు నిర్వహించిందని గుర్తు చేశారు అర్హులైన పేదల కు భూమి దక్కాలని ,కౌలు రేట్లు తగ్గించాలని, గ్రామీణ ప్రాంతాలలో సాగు చేస్తున్న రైతులకు రుణాలు మాఫీ చేయాలని అనేక ప్రాంతీయ డిమాండ్లను తీసుకొని నిరంతరం పోరాటాలు నిర్వహించిందన్నారు. స్వామి సహజనంద సరస్వతి మొదటి అధ్యక్షునిగా ఎన్జీరంగా కార్యదర్శిగా ఈ సంఘం ఏర్పడిందని తెలిపారు ఆవిర్భావ కాలంలో ఈఎంఎస్ నంబూద్రి పాద్, సుందరయ్య లాంటి అనేకమంది జాతీయ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్ శక్తులకు అప్పగించే విధానాన్ని రైతాంగం గమనించాలని కోరారు. మూడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ఆ చట్టాలను వెనక్కి తీసుకుంటూనే చాపకిందినీరుల కేంద్రం అమలు చేయడానికి





పూనుకుంటుందని విమర్శించారు విద్యుత్ సంస్కరణ బిల్లు పార్లమెంటులో పెట్టిందని అన్నారు దీనివలన ప్రజానీకానికి నష్టం చేసే విధానాలను కేంద్రం అవలంబిస్తుందని అన్నారు . ఎన్నికలు జరుగుతున్న ఈ సందర్భంలో రైతు రుణాల గురించి మాట్లాడడం లేదని, కనీసం మద్దతు ధర చట్టం గురించి మాట్లాడడం లేదని అన్నారు. కలిసి వచ్చే రైతు సంఘాలను కలుపుకొని ఆందోళన పోరాటాలు తీవ్రతరంచేస్తామని హెచ్చరించారు. రైతు సంఘం జిల్లా నాయకులు కుంభం కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండెంపల్లి సరోజ, రైతు సంఘం నల్గొండ పట్టణ నాయకులు ఊట్కూరి మధుసూదన్ రెడ్డి ,మేకల రవీందర్ రెడ్డి, గడ్డం రాములు ,సల్లోజు విష్ణుమూర్తి, పాక మల్లయ్య ,కళ్లెం బుచ్చిరెడ్డి, కళ్ళు రామకృష్ణారెడ్డి, దండెంపల్లి యాదయ్య, మారయ్య సాకే వెంకటేశ్వర్లు, కత్తుల ముత్తయ్య, లోకసాని జాన్ రెడ్డి శ్రీనివాస చారి, చెరుపల్లి శివమ్మ ,శ్యామల ప్రసన్న,నెరే జానయ్య, సువర్ణ, రమేష్ ఎన్నమల్ల నారాయణ పాల్గొన్నారు.

# ఉగాది తెలుగు సంవత్సరం ప్రారంభం సందర్భంగా భగవద్గీత మాలిక ఆవిష్కరణ



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 11.(క్విక్ టుడే)** : ఉగాది తెలుగు సంవత్సరం ప్రారంభం సందర్భంగా భగవద్గీత మాలిక (క్యాలెండర్)ను ప్రత్యేక ఆహ్వానితులు %=చా% విభాగ్ సంఘ చాలక్ గార్లపాటి వెంకటయ్య , ఫౌండేషన్ చైర్మన్ సిరిప్రోలు రమేష్ నేతగారు, ప్రముఖ డాక్టర్లు రాపోలు గణేష్, గంజి గణేష్ , సరస్వతి శిశు మందిర్ అధ్యక్షులు మేడం ప్రభాకర్ లు ఆవిష్కరించారు. ఆహ్వానితులు మాట్లాడుతూ హిందూ మతం, హైందవ సాంప్రదాయం మరియు సనాతన ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, భగవద్గీతను పారాయణం చేసి కర్మ సారాంశాన్ని అవగతం చేసుకొని సన్మార్గంలో నడిచి, భావితరాలకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. ప్రతి ఇంటిలో భగవద్గీతను కలిగి ఉండి ప్రతిరోజు ఉదయం కుటుంబ సభ్యులతో కలిసి పారాయణం చేసినచో ముందు తరాలకు సంస్కృతి సాంప్రదాయాలను, ధర్మ మార్గాన్ని చూపించిన వారమవుతామని చైర్మన్ రమేష్ నేత అన్నారు. అనంతరం దేవస్థాన కమిటీ ప్రత్యేక ఆహ్వానితులను శాలువాలతో సన్మానించడం జరిగింది. ఇట్టి బృహత్కార్యములో దేవస్థానం కోశాధికారి కర్నె వరప్రసాద్, ఫౌండేషన్ సభ్యులు చిట్టిప్రోలు బిక్షమయ్య, సాంస్కృత భారతి సభ్యులు యోగ గురువు శివ, దొంగరి యాదగిరి యాదవ్, స్రవంతి కిషోర్, జెల్ల పుల్లయ్య, సురేందర్ రావు, వోలీ సమీర్ కుమార్, సోమ యాదగిరి, పొగాకు నాగరాజు, ఇమ్మడి పరమేష్, ఉప్పు శేఖర్, జిల్లేపల్లి యాదగిరి, ధర్మిశెట్టి కోటి, కోట నాగరాజు, కర్నె శివకుమార్, ధరక్ సువర్ణ, భవాని, బాయమ్మ , ఎ. సరిత ఆలయ పూజారి బ్రహ్మానంద శర్మ తదితరులు పాల్గొన్నారు.

PLOTS FOR SALE

JANAGAON TOWN
SRI SAI RAM VENTURE
జనగామ జిల్లా కేంద్రం.. నర్మెట్ట రోడ్
చదరపు గజం రూ.4500 -6500
99592 02369

PVR CONSTRUCTIONS
HOUSE FOR SALE

INDEPENDENT HOUSE
EAST - 167 SQ. YADS & WEST - 156 SQ. YADS
NEAR JODIMETLA X ROAD, WARANGAL HIGHWAY, HYDERABAD
9885119830
7013672656
8106654775

PLOTS FOR SALE
JANAGAON TOWN
HANUMAKONDA ROAD
78930 45646
96769 74480

జన్మదిన, వివాహ
పదవీ విరమణ
శుభాకాంక్షలు

ఉద్యోగం, వ్యాపారం
రియల్ ఎస్టేట్
బహిరంగ ప్రకటనలు

జయంతి, వర్థంతి
శ్రద్ధాంజలి, నిర్యాణము
అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి
88864 60073
81259 72476

## రంజాన్ పురస్కరించుకొని

# మంచినీటి సరఫరా

### ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 11.(క్విక్ టుడే) :** నల్లగొండ జిల్లా మునుగోడు రోడ్డు ఈద్గా నందు ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం తెలంగాణ ఆధ్వర్యంలో మంచినీటి కేంద్రాన్ని ఏర్పాటు చేసి మంచినీరు పంపిణీ చేయడం జరిగింది. ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ మాట్లాడుతూ హిందూ ముస్లిం అందరూ సోదర భావంతో కలిసిమెలిసి ఉండాలని రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో కలిసి ఉండాలని ముబారక్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి మంచినీటి కేంద్రాన్ని ప్రారంభించి 1 టౌన్ సీఐ సత్యనారాయణ గారు శాంతియుత సంఘం అధ్యక్షులు ఆఫీస్ ఖాన్ సిఎస్టి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొంపెల్లి బిక్షపతి కనగల్ ఎస్సై రామకృష్ణ వారు మాట్లాడుతూ వేసవికాలంలో మంచినీటి కేంద్రం ఏర్పాటు చేయడం చాలా సంతోషనియమని తెలియజేశారు
ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు అడ్వకేట్ మస్యుద్దీన్ నజీరుద్దీన్ ఏర్పుల కామేశ్వర్, సంఘ నాయకులు సెంట్రల్ కమిటీ మెంబర్ కొండేటి నరేష్ కుమార్ నియోజకవర్గ ఇన్చార్జ్ పగడాల శివతేజ కట్టెల మహేష్, స్టీరింగ్ కమిటీ నాయకులు చిత్రం శ్రీనివాస్ భాష పాక దుర్గయ్య, జిల్లా కమిటీ సభ్యులు గంట సుమంత్ రమేష్ అనిల్ నాయక్ జిల్లా కన్వీనర్ అల్లంపల్లి కొండన్న జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వంగూరి సునీల్ కుమార్ నరేందర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్ లో ఘనంగా రంజాన్ వేడుకలు




**బోడుప్పల్ :** మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నగర పరిధిలోని మస్జీద్-ఏ-కతుబ్షాహీ (ఆలంగీర్) నందు పెద్దసంఖ్యలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు. మత గురువు మహమ్మద్ షఫీ ఆలం రంజాన్ సందేశాన్ని ఇచ్చారు. చిన్నాపెద్దలు పరస్పరం ఆలింగనం చేసుకుని పండగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. మస్జీద్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ తాజుద్దీన్ మాట్లాడుతూ....పవిత్ర ఖురాన్ అవతరించిన మాసంలో ముస్లింలు ఉపవాసాలు ఉంటూ ఆధ్యాత్మిక చింతనతో ప్రత్యేక ప్రార్థనలు, దానధర్మాలు చేస్తుంటారన్నారు. తెలంగాణ సమాజం "గంగా, జామునా తెహజీబ్" మత సామరస్యానికి ప్రతీక అన్నారు. ముస్లింలు తమ ఉపవాస దీక్షలు విరమించి భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో రంజాన్ పండుగ జరుపుకోవడానికి సహకరించిన మున్సిపల్ అధికారులకు ,సిబ్బందికి, పోలీస్ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మన సమాజంలో సామరస్యం, కరుణ, స్ఫూర్తిని పెంపొందించాలన్నారు. ప్రతి ఒక్కరికి మంచి ఆరోగ్యం, శ్రేయస్సు కోసం ప్రార్థిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మస్జీద్ కమిటీ సభ్యులు మహబూబ్ అలీ,మొహమ్మద్ ఖాన్, అలీం, ఖాదర్,మీరావలి,అబ్దుల్ హమీద్,అహ్మద్, అక్బర్, షఫీ, అబ్బాస్, మిస్కిన్ వలి, ఇస్మాయిల్, మోయిన్, పాల్గొన్నారు

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్

### ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేసిన పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి





**పీర్జాదిగూడ, క్విక్ టుడే :** రంజాన్ పర్వదినం ఈద్ ఉల్ ఫితర్ సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఈద్గాలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో అయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పవిత్ర రంజాన్ ఉపవాస దీక్షల మాసం క్రమశిక్షణ, ఆధ్యాత్మిక చింతన, దాతృత్వం,ప్రేమ, క్షమ, దయ, ఉపకారం, సోదరభావం, ఐక్యతను పెంపొందిస్తుందని పేర్కొన్నారు. పవిత్ర ఖురాన్ అవతరించిన మాసంలో ముస్లింలు ఉపవాసాలు ఉంటూ ఆధ్యాత్మిక చింతనతో ప్రత్యేక ప్రార్థనలు, దానధర్మాలు చేస్తుంటారన్నారు. తెలంగాణ సమాజం "గంగా, జామునా తహజీబ్" మత సామరస్యానికి ప్రతీక అన్నారు. ముస్లింలు తమ ఉపవాస దీక్షలు విరమించి భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి రంజాన్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

### అరుంధతి మేధావుల సంఘం సంఘం ఆధ్వర్యం నిర్వహణ




**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 11.(క్విక్ టుడే) :** నల్లగొండ పట్టణంలో మహాత్మ జ్యోతిభా పూలే 198వ జయంతి ఉత్సవం అరుంధతీ మేధావుల సంఘం ఆధ్వర్యంలో సంఘం ప్రధాన కార్యదర్శి బాషపాక చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భాష పాక చంద్రశేఖర్ మాట్లాడుతూ 'దేశం అనే దేహానికి శూద్రులు ప్రాణం, రక్తనాళాల వంటివారు' అని ఎలుగెత్తి చాటిన మహనీయుడు జ్యోతిరావ్ పూలే. కులం పేరుతో తరతరాలుగా, అన్ని రకాలుగా అణచివేతకు గురైన దళిత, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడి, సాధికారత కల్పనకు కృషి చేసిన గొప్ప సంస్కర్త జ్యోతిరావ్ గోవిందరావు పూలే అని వారియొక్క సేవలను కొనియాడారు ఈ యొక్క కార్యక్రమంలో సంఘ సభ్యులు శ్రీపతి యాదయ్య, డేవిడ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సానుభూతి కోసం రేవంత్ యత్నాలు: డికె అరుణ

**మహబూబ్‌నగర్:** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై బీజేపీ నాయకురాలు డీకే అరుణ మండిపడ్డారు. తనకు వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్నారంటూ రేవంత్ చేసిన వ్యాఖ్యలను తిప్పికొట్టారు. ఎన్నికల్లో గెలవాలనుకోవడం కుట్ర అవుతుందా ? అని ఆమె ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన 6 గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.

# అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి

### నల్లగొండ జిల్లా ఎస్పీ చందనా దీప్తి



**నల్లగొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11. (క్విక్ టుడే) :** జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, జూదం,పి.డి.యస్ రైస్, అక్రమ ఇసుక రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ చందన దీప్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లడుతూ జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్న వారిపై ప్రత్యేకమైన పటిష్ఠ నిఘా పెడుతూ అక్రమ రవాణా గాంజా,ఇసుక, జూదం, పిడియస్ రైస్ లాంటి అక్రమ రవాణా కార్యకలాపాలకు పాల్పడుతున్న వారి పై కేసులు నమోదు చేస్తూ ఎప్పటికప్పుడు నిఘా పెడుతూ తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. జిల్లాలో ఇలాంటి నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇలాంటి నేరాలకు తరుచూ పాల్పడితే వారిపై పిడి యాక్ట్ ను నమోదు చేస్తామని హెచ్చరించారు.

# బిజెపిని ఓడించి రాజ్యాంగాన్ని కాపాడుకుందాం



**చెన్నూర్, ఏప్రిల్ 11.క్విక్ టుడే న్యూస్ :** చెన్నూర్ మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే 197 వ జయంతి సందర్భంగా పూల మాలలు వేసి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పీవోడబ్ల్యూ జిల్లా నాయకులు మద్దేల భవాని మాట్లాడుతూ గత 18వ శతాబ్దంలో శూద్రులు అతిశూద్రులు మా అగ్రవర్ణాలకు సేవ చేయడం కోసమే పుట్టారు అంటూ విద్యకు దూరం చేసిన తీరును చాలా జాగ్రత్తగా గ్రహించిన మహాత్మ జ్యోతిరావు పూలే 1873 లో మానసిక బానిసత్వం విముక్తి జరగాలని గులాంగిరి బుక్ రాశారు. గులాంగిరి బుక్ ప్రతి ఇంట్లో ఉండాలి అన్నారు. గత పది సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వం కులం పేరుతో మతోన్మాదాని పెంచి పోషిస్తూ, మానసిక బానిసలను చేసి పాత రోజులు తేవాలని కుట్ర బుద్ధితో నేడు పార్లమెంటులో 400 సీట్లు గెలవటం కోసం అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. 400 సీట్లు వస్తే భారత రాజ్యాంగాన్ని మార్చి రామరాజ్యం ఏర్పాటు చేస్తాము అంటున్నారు. భారత రాజ్యాంగం మార్చితే ప్రజలకు కనీస స్వేచ్ఛ లేకుండా పోతుంది దళిత బహుజన ప్రజలందరూ మహనీయుల స్ఫూర్తితో బిజెపి పార్టీకి ఓట్లు వేయకుండా జాగ్రత్త వహించాలి అన్నారు. రాజ్యాంగం రక్షణకై ఐక్య పోరాటాలు చేయాల్సిన అవసరం ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో పీవోడబ్ల్యూ జిల్లా నాయకులు కె శిరీషఐఎఫ్‌టీయూ చెన్నూర్ డివిజన్ అధ్యక్షులు మాసాని రమేష్. సీఐటీయూ జిల్లా నాయకులు నగేష్, ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు గోపాల్, ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి బి గోపీనాథ్ పాల్గొన్నారు.

## గుండాల మండల వ్యాప్తంగా రంజాన్ వేడుకలు



**గుండాల, క్విక్ టుడే :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలోని వివిధ గ్రామాల తో పాటు గుండాల మండల కేంద్రంలోని ఈద్గా వద్ద రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. ప్రార్థన అనంతరం ఒకరికి ఒకరు అలింగం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మజీద్ సదర్ షాపుద్దీన్ జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎండి ఖలీల్ హాజ్ కమిటీ సభ్యులు ఎండి షర్భుద్ధిన్ అన్వర్ ఇర్ఫాన్ అబ్బాస్ యాకూబ్ ఆజాం జలీల్ ఉస్మాన్ ఘౌస్ జాంగిర్ ఇమ్రాన్ దస్తగిరి పాల్గొన్నారు.

## ఎండోమెంట్ సెల్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా పాలకుర్తి శేషగిరిరావు




**మేడిపల్లి, క్విక్ టుడే :** భారతీయ జనతా పార్టీ ఎండోమెంట్ సెల్ (ధార్మిక పరిషత్) స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా పాలకుర్తి శేషగిరిరావును నియమిస్తూ కన్వీనర్ సూర్య ప్రకాష్ అన్నావజ్జుల నియామక పత్రాన్ని జారీ చేయగా, మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శేషగిరిరావు మాట్లాడుతూ బిజెపి పార్టీ నుండి ఎండోమెంట్ సెల్ (ధార్మిక పరిషత్) తెలంగాణ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా తనకు బాధ్యతలు అప్పగించినందుకు బిజెపి పార్టీ ఎండోమెంట్ సెల్ (ధార్మిక పరిషత్ ) రాష్ట్ర కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు అప్పగించిన బాధ్యతలను క్రమశిక్షణ చిత్తశుద్ధి అంకితభావంతో బిజెపి పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు




**చెన్నూర్, ఏప్రిల్ 11. క్విక్ టుడే న్యూస్ :** చెన్నూరు పట్టణం లో జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెన్నూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చెన్న సూర్యనారాయణ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలదండ లు వేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ జ్యోతిరావు పూలే అంధకారంలో ఉన్న భారతదేశంలో వెలుగును పంచిన మహనీయుడని ఆ కాలంలోనే మహిళల అభివృద్ధికి విద్య ఎంతో తోడ్పడుతుందని బాల్య వివాహం నిర్మూలించాలని కుల వ్యవస్థ నిర్మూలించాలని పోరాడిన మహనీయుడని అని అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ జ్యోతిరావు పూలే సూచించిన మార్గంలో నడుస్తూ బడుగు బలహీన వర్గాల అభ్యుదయ కోసం పార్టీ పనిచేస్తుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చెన్న సూర్యనారాయణ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజమౌళి గౌడ్,చీర్ల సుధాకర్ రెడ్డి,కుర్మా సత్యనారాయణ గౌడ్,పాతాళ నాగరాజు,కడవండి మహేష్,చిన్నూర్ రాజేష్,బొడ్డు రాకేష్,లింగంపల్లి మహేష్,బొమ్మ రమేష్ రెడ్డి,జడల సతీష్,నారాయణ,సుశీల్ కుమార్,చింతల శ్రీనివాస్,చెన్న వెంకటేశ్వర్,కరీం,సలీం,పోగుల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు



**పినపాక, ఏప్రిల్ 11, క్విక్ టు డే న్యూస్ :** బూర్గంపాడు మండల కేంద్రం వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో నిర్వహించిన అసంఘటిత రంగ కార్మికులతో మహత్మ జ్యోతి రావు పూలే 198వ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, కార్మికులు పాల్గొని మహాత్మ జ్యోతిరావు పూలేను పూలతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కమిటీ కన్వీనర్ కే వి రమణ మాట్లాడుతూ మహిళా విద్యతోనే సామాజిక అభివృద్ధి సాధ్యమని తలచి క్రీ.శ 1848లో మహారాష్ట్ర పూణేలో మొట్టమొదటి పాఠశాల నిర్మించి ఎన్నో అవమానాలను బరించి బాలికలు, వితంతువులు, మహిళలకు సావిత్రిబాయి పూలే మరియు మిత్రుల సహకారంతో విద్యా బోధన చేశారని తెలిపారు. ఆనాడు సత్యశోధక్ సమాజ్ సంస్థ ఏర్పాటు ద్వారా సతీసహగమనం, వితంతువుల సాంఘిక బహిష్కరణ , బాల్యవివాహాలు , అంటరానితనం లాంటి సాంఘిక దురాచారాలను కూడా రూపుమాపుటలో విశేష కృషి చేశారని పేర్కొన్నారు. జయంతి వేడుకల్లో కమిటీ గౌరవ అధ్యక్షులు భూపల్లి నరసింహారావు కన్వీనర్ కే వి రమణ, మంద నాగరాజు మాజీ ఎంపీటీసీ, జర్నలిస్టు కందుకూరి శ్రీనివాస చారి , ఇసంపల్లి వెంకటేశ్వర్లు, గాడిద దామోదర్, అయ్యోరి శ్రీహరి, బండ్ల వెంకటేశ్వర్లు, కేసుపాక రాంబాబు, మందా సంపత్, కేసుపాక నరేష్, రాయల బతుకయ్య, కేసుపాక పిచ్చయ్య, తోకల రాజయ్య, బండ్ల పుల్లయ్య, తోకల దుర్గాప్రసాద్, మంద భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పీవీ కాలనీలో భక్తిశ్రద్ధలతో ఈద్-ఉల్-ఫితర్ వేడుకలు



**పినపాక, ఏప్రిల్ 11, క్విక్ టుడే న్యూస్ :** నెలరోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు చేసి 30వ రోజు నెలపొడుపు చూసిన మరుసటి రోజు ప్రపంచవ్యాప్తంగా ముస్లిం సోదరులు నిర్వహించుకునే ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ వేడుకలను పీ వి కాలనీలో ముస్లిం సోదరులు కూనవరం వాటర్ ట్యాంక్ వద్ద ఈద్గాలో అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొన్నారు, మసీదు మత ప్రబోధకులు హాఫీజ్ సాబ్ ఇస్మాయిల్ ఈద్-ఉల్-ఫితర్ పండుగ ప్రత్యేకత ఆధ్యాత్మికత మరియు దేశభక్తి పరమత సహనం,ఐక్యత, సామాజిక సేవ లాంటి చక్కని అంశాలను ముస్లిం సోదరులకు అర్ధమయ్యేలా వివరించారు, నిరుపేద ఆకలి గుర్తించి వారికి సహాయపడే విధంగా చెల్లించే



ఫిత్రా (దానం) ప్రత్యేకతను ముస్లిం సోదరుల బాధ్యతలను ఆయన తమ ప్రవచనంలో గుర్తు చేశారు , ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ముస్లింలు అలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ తెలుపుకున్నారు, బొంబాయి కాలనీ ఖబరస్థాన్ సందర్శించి అమరులను స్మరిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు, రంజాన్ ప్రత్యేక ప్రార్థనల సందర్భంగా ఎవరికి ఎలాంటి అసౌకర్యం కలవకుండా మసీదు కమిటీ చక్కని ఏర్పాట్లు చేశారు,రంజాన్ పండుగను పురస్కరించుకుని పివి కాలనీలో ముస్లిం సోదరులు కొత్త దుస్తులు ధరించి అత్తరు, సెంటు వాసనలతో, ప్రత్యేక వంటకం ఖీర్ సేమ్యా , బిర్యాని రుచులను బందు మిత్రులతో ఆస్వాదిస్తూ పండుగ జరుపుకున్నారు, ఈ కార్యక్రమంలో సదర్ ఎండి హాబీబ్ ,షేక్ అబ్దుల్ రవూఫ్, ఇస్మాయిల్ ,సలీం, నూర్ అహ్మద్, పర్వేజ్ ,హుస్సేన్ ఖాన్ ఫెరోజ్, అఫ్జల్, రహీం, మోహినుద్దీన్, అమీనుద్దీన్, ఇమ్రాన్, గయాసుద్దీన్, కలీం ,ఖాజా, మో యిన్ కమిటీ సభ్యులు మత పెద్దలు, ముస్లిం యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే పాయం



**పినపాక, ఏప్రిల్ 11, క్విక్ టుడే న్యూస్ :** గురువారం రంజాన్ వేడుకల సందర్భంగా ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. పవిత్ర రంజాన్ ఉపవాస దీక్షల మాసం క్రమశిక్షణ, ఆధ్యాత్మిక చింతన, దాతృత్వం, ప్రేమ, క్షమ, దయ,ఉపకారం, సోదరభావం, ఐక్యతను పెంపొందిస్తుందని అన్నారు. పవిత్ర ఖురాన్ అవతరించిన మాసంలో ముస్లింలు ఉపవాసాలు ఉంటూ ప్రత్యేక ఆధ్యాత్మిక చింతనతో ప్రార్ధనలు, దాన ధర్మాల చేస్తుంటారని అన్నారు. తెలంగాణ సమాజం మత సామరస్యానికి పెట్టినది పేరని ఆయన వివరించారు.ముస్లింలు తమ ఉపవాస దీక్షలు విరమించి భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి రంజాన్ పర్వదినాన్ని ఘనc గా జరుపుకోవాలని ముస్లిం కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో హైమద్ పాషా, పిరినాకి నవీన్, గుడిపూడి కోటేశ్వరరావు, ముస్లిం మత పెద్దలు టిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దాతృత్వానికి నిదర్శనం రంజాన్ పండుగ

### జావిద్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు



**పినపాక, ఏప్రిల్ 11, క్విక్ టుడే న్యూస్ :** గురువారం రంజాన్ వేడుకల సందర్భంగా మణుగూరు కోఆప్షన్ సభ్యులు జావిద్ పాషా కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలపడానికి మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు స్వయంగా తన పార్టీ కార్యకర్తలతో ఇంటికి వెళ్లి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రేగ కాంతారావు మాట్లాడుతూ.. పవిత్ర రంజాన్ ఉపవాస దీక్షల మాసం క్రమశిక్షణ, ఆధ్యాత్మిక చింతన, దాతృత్వం, ప్రేమ, క్షమ, దయ,ఉపకారం, సోదరభావం, ఐక్యతను పెంపొందిస్తుందని అన్నారు. పవిత్ర ఖురాన్ అవతరించిన మాసంలో ముస్లింలు ఉపవాసాలు ఉంటూ ఆధ్యాత్మిక చింతనతో ప్రత్యేక ప్రార్థనలు, దాన ధర్మాల చేస్తుంటారన్నారు. తెలంగాణ సమాజం మత సామరస్యానికి పెట్టినది పేరని ఆయన వివరించారు.ముస్లింలు తమ ఉపవాస దీక్షలు విరమించి భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి రంజాన్ పర్వదినాన్ని ఘనc గా జరుపుకోవాలని నలుగురు కో ఆప్షన్ సభ్యులు జై పాషా కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

## దేశవ్యాప్తంగా రంజాన్

ప్రార్థనలకు వచ్చే వారికి భయ్యా పార్కింగ్, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకులో స్థలం కేటాయించారు. పురానాపూల్ నుంచి బహదూర్‌పురా వైపునకు వెళ్లే బస్సులను జియాగూడ వైపునకు మళ్లిస్తూ పోలీసులు ఆంక్షలు విధించారు.

**షబ్బీర్ నివాసానికి సిఎం రేవంత్ - రంజాన్ విందు ఇచ్చిన అలీ**

సీఎం రేవంత్ రెడ్డి వేడుకల్లో పాల్గొన్నారు. గురువారం రంజాన్ సందర్భంగా హైదరాబాద్‌లో కాంగ్రెస్ నేత షబ్బీర్ అలీ నివా సానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విందు ఆరగించారు. కాగా, రంజాన్ పర్వదినం లౌకికవాదానికి, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటనలో ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈద్-ఉల్-ఫితర్ వేడుకలను కుటుంబసభ్యులు, బంధుమిత్రులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఉపవాస దీక్షలు, క్రమశిక్షణతో నిర్వహించే ప్రార్థనలు, పేదలకు చేసే దాన ధర్మాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు.

## స్థిరమైన ప్రభుత్వంతోనే

ట్రిపుల్ తలాక్ చట్టాన్ని రద్దు చేశామని పేర్కొన్నారు. లోక్ సభ స్థానాలు, అసెంబ్లీ స్థానాల్లో మహిళ నేతలకు రిజర్వేషన్ కల్పించామని ప్రధాని మోదీ గుర్తుచేశారు. ఒకవేళ కాంగ్రెస్ పార్టీ అధికారంలో కొనసాగితే వన్ ర్యాంక్ వన్ పెన్షన్ అమల్లోకి వచ్చేది కాదని వివరించారు. మాజీ సైనిక ఉద్యోగులకు రూ.500 కోట్లు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటన చేసింది. తమ ప్రభుత్వం ఇప్పటికే రూ.1 లక్ష కోట్లను సైనికుల ఖాతాల్లో జమ చేసిందని మోదీ వివరించారు. ఉత్తరాఖండ్‌కు చెందిన 3500 మంది మాజీ సైనిక ఉద్యోగ కుటుంబాలు ఉన్నాయని వివరించారు. సైనికులకు బు÷-లలెట్ ప్రూఫ్ జాకెట్లను అందజేశామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అత్యాధునికి రైఫిళ్లను సమకూర్చామని ప్రకటించారు. ్గట్స్ అందజేశామని ప్రధాని మోదీ వెల్లడించారు. తమ హయాంలో జాతీయ రహదారుల అభివృద్ధి చేశామని, టన్నెల్స్ మెరుగుపరిచామని పేర్కొన్నారు.

## ఎమ్మెల్సీ కవితకు

తాజాగా సీబీఐ కస్టడీలోకి తీసుకోవడం సంచలనంగా మారింది. మరోవైపు, కవిత రెగ్యులర్ బెయిల్ పిటిషన్ పై ఈ నెల 16న విచారణ జరగనుంది. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో రోజుకో కీలక పరిణామం చోటు చేసుకుంటోంది. తనకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కవిత దాఖలు చేసిన పిటిషన్ ను రౌస్ అవెన్యూ కోర్టు ఈ నెల 8న కొట్టేసింది. చిన్న కుమారుడికి పరీక్షలు ఉన్నందున ఈ నెల 16 వరకూ మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కవిత పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై విచారణ జరిపిన న్యాయస్థానం.. ఏప్రిల్ 4న తీర్పును రిజర్వ్ చేసింది.
అనంతరం ఈ నెల 8న దీనిపై తీర్పు వెలువరించింది. ఇక, ఈ కేసుకు సంబంధించి సీబీఐ అధికారులు కవితను గతంలోనే హైదరాబాద్ లో విచారించారు. ఈడీ కేసులో తీహార్ జైలులో ఉన్న అనంతరం ఆమెను కోర్టు అనుమతితో ఈ నెల 6న ప్రశ్నించారు. తాజాగా, ఆమెను తీహార్ జైలు నుంతి తమ కస్టడీలోకి తీసుకున్నారు.

## మద్దతు ధరలు..ఉద్యోగాల కల్పన

చెందిన వ్యక్తులు కనిపించరు. మీడియాను కేవలం 15-20 మంది మాత్రమే నియంత్రిస్తున్నారు. వారు ప్రధాని మోదీనే పగలు, రాత్రి చూపిస్తున్నారు. వారికి ప్రజా సమస్యలు పట్టవు. అందుకే సమస్యలను చూపించరు' అని రాహుల్ విమర్శించారు. ఎలక్టోరల్ బాండ్ల ద్వారా బడా పారిశ్రామికవేత్తల నుంచి బీజేపీ డబ్బులు తీసుకుంటోందని రాహుల్ ఆరోపించారు. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీ బ్యాంకు ఖాతాలను స్తంభింపజేశారని అన్నారు. రానున్న ఎన్నికలు దేశంలోని పేద ప్రజలకు, 22-25 మంది బిలియనీర్లకు మధ్య జరిగే పోరు అని ఆయన అభివర్ణించారు.

## పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో

పథకాల కార్యాచరణ బహుజన వర్గాల ఆత్మగౌరవాన్ని ద్విగుణీకృతం చేసిందని తెలిపారు. అన్ని రంగాల్లో దేశానికి ఆదర్శంగా నిలిపిందన్నారు. అదే స్ఫూర్తి, కార్యాచరణ కొనసాగాలని ఆకాంక్షించారు. అన్ని రంగాల్లో బహుజనులు సమానత్వం సాధించేలా కృషి చేయడమే పూలేకు ఘన నివాళి అన్నారు. కాలంతో సంబంధం లేకుండా చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి పూలే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కులవివక్ష, అసమానతలపై ఆనాడే పూలే పోరాడారని చెప్పారు. విద్యతోనే సమానత్వం వస్తుందని, సావిత్రిబాయితో కలిసి అందరికి విద్య అందించేందుకు కృషి చేశారని తెలిపారు. తెలంగాణలో భవన్‌లో మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మధుసూదన్ చారి, కర్నెప్రభాకర్, పొన్నాల లక్ష్మయ్యతో కలిసి పూలేకు కేటీఆర్ నివాళులర్పించారు.

## తెలంగాణలో కొన్నిచోట్ల

కొనసాగుతున్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో కింది స్థాయి గాలులు దక్షిణ, ఆగ్నేయ దిశల నుండి వీస్తున్నాయని అధికారులు తెలిపారు. ఈ క్రమంలో రెండ్రోజుల పాటు తెలంగాణ రాష్ట్రంలో కొన్ని జిల్లాలలో తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు అక్కడ అక్కడ కురిసే అవకాశం వుంది.

# మూడో విడత ఎన్నికలకు

మూడో దశ నామినేషన్ల ప్రక్రియ నేటి నుంచి ప్రారంభం కానుంది. మూడో దశలో 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలోని 94 పార్లమెంట్ నియోజకవర్గాలకు ఎన్నికలు జరగనున్నాయి. అస్సాం, బీహార్, ఛత్తీస్‌ఘడ్, దాద్రా నగర్ హవేలీ, డామన్ %ౖ% డయ్యు, గోవా, గుజరాత్, జమ్మూ %ౖ%కాశ్మీర్, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలలో మూడో దశలో ఎన్నికలు జరగనున్నాయి. మధ్యప్రదేశ్‌లోని బేతుల్ నియోజకవర్గానికి రెండో దశలో ఎన్నికలు జరగాల్సి ఉండగా బేతుల్ బీఎస్పీ ఎంపీ అభ్యర్థి మరణించడంతో ఆ స్థానానికి మూడో దశలో ఎన్నికలు నిర్వహించనున్నారు.

# కాళేశ్వరానికి తాత్కాలిక మరమ్మత్తులు

### వర్షాకాలానికి అనుగుణంగా చర్యలు

**కరీంనగర్,ఏప్రిల్11:** వర్షాకాలంలో నీటిని నిల్వ చేయడానికి వీలుగా కాళేశ్వరం బ్యారేజీలకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని నీటిపారుదల శాఖ నిర్ణయించింది. వచ్చే వర్షాకాలంలో ఉపయోగించుకునేందుకు వీలుగా మరమ్మత్తులు చేపడతారు. తరవాత డ్యాం సేఫ్టీ అథారిటీ నివేదిక ఆధారంగా శాశ్వత మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకుంటారు. ఈ మేరకు ఇంజినీర్ ఇన్ చీఫ్ అనిల్‌కుమార్ కాంట్రాక్ట్ సంస్థలకు సూచించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు తాత్కాలిక మరమ్మతులు చేసి.. వర్షాకాలంలో నీటిని నిల్వ చేయడంపై ఈఎన్సీ ప్రాజెక్టుల ఇంజనీర్లతో సమీక్షించారు. ఇప్పటి వరకు జరిగిన అంశాలను పక్కనపెట్టి.. తాత్కాలిక మరమ్మతులు చేసి నీటిని నిల్వ చేయడంపై దృష్టి సారించాలని ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ ప్రతిపాదించింది. అయితే తాత్కాలిక మరమ్మతుల్లో భాగంగా ఏయే పనులు చేపట్టాలి, ఏ పని ఎంత చేయాలి, ధరలు ఎంత, పనులకు డిజైన్లు ఎవరిస్తారని కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులు ప్రశ్నించినట్టు తెలిసింది. మూడు బ్యారేజీలు, పంపుహౌస్‌లకు కలిపి
సుమారు రూ.600 కోట్లకు పైగా బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, డిఫెక్ట్ లయబిలిటీ పీరియడ్‌లో ఏమైనా సమస్య వస్తే చేయడం వేరని.. ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్‌కు మూడేండ్లుగా బిల్లులు చెల్లించకపోతే ఏం చేయగలమని వారు చెప్పినట్లు తెలిసింది. దీనిపై సమావేశంలో చర్చ జరిగినట్లు తెలిసింది. 'బ్యారేజీల పటిష్ఠానికి సంబంధించిన పరీక్షలు చేయలేదు. నీటిని పూర్తిగా తొలగించడం ఇదే మొదటిసారి. రెండు బ్యారేజీల్లో ఇసుక మేట వేసి ఉంది. బ్యారేజీలు కట్టి రిజర్వాయర్లలాగా వినియోగించడం వల్ల సమస్యలు వచ్చాయనే అభిప్రాయాన్ని కొందరు వ్యక్తం చేసినట్టు తెలిసింది. మేడిగడ్డ బ్యారేజీ ఏడో బ్లాక్‌కు షీట్ పైల్స్ వేసి గ్రౌటింగ్ చేయాలని, రాఫ్ట్ కింద గుంతలు ఏ మేరకు ఉన్నాయో నిర్ధారించుకొని చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖ ఇంజినీర్లు కోరినట్టు తెలిసింది. పంపుహౌస్‌లు మళ్లీ మునగకుండా ఏం చేయాలన్న దానిపైనా సమావేశంలో చర్చించినట్టు తెలిసింది. బ్యారేజీల దిగువన నీటి వేగానికి తగ్గట్టుగా చర్యల విషయంలో డ్యాం సేఫ్టీ అథారిటీ సిఫారసుల ఆధారంగా శాస్త్రీయంగా పనులు చేపట్టాలని కొందరు సూచించినట్టు తెలిసింది. అయితే ఏయే మరమ్మతులు చేయాల్సి ఉంటుంది, ఎంత వ్యయమవుతుంది, దాన్ని ఎవరు భరించాలనేది తేలకుండా ప్రస్తుతం ముందుకెళ్లే అవకాశం లేదని తెలుస్తోంది.

# ఉగ్రవాద నిర్మూలనకు మేం సిద్ధం

### పాక్‌లోనూ ఉగ్రవాదాన్ని తుదముట్టించగలం

### అందుకు సిద్దమేనా : పాక్‌కు రాజ్‌నాథ్ సూచన

**న్యూఢిల్లీ,ఏప్రిల్11:** ఉగ్రవాద నిర్మూలన మీకు చేతకాకపోతే..మాతో చేతులు కలపండి..మేం సాయం చేస్తాం..ఉగ్రవాదాన్ని అణచివేస్తామని పాక్‌కు కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరించారు. దేశంలో ఎన్నికల వాతావరణం నెలకొని ఉందని, ఇలాంటి పరిస్థితుల్లో భారత్ పై దుష్ప్రచారం చేసేవారికి తగిన గుణపాఠం చెబుతామని చైనా, పాకిస్థాన్‌లకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరించారు. ప్రధాని మోదీ అధికారంలో ఉండగా భారతదేశం నుంచి ఒక్క అంగుళం భూమినీ ఆక్రమించలేరని అన్నారు. ఉగ్రవాద భారాన్ని పాకిస్థాన్ భరించాల్సి వస్తుందని దాయాది దేశానికి వార్నింగ్ ఇచ్చారు. పీఓకే ఇండియాదేనని స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని నియంత్రించలేమని పాకిస్థాన్ భావిస్తే ఉగ్రవాద నిర్మూలనకు భారతదేశం సహకరించడానికి సిద్ధంగా ఉందని వెల్లడించారు. సంభాల్‌లో జరిగిన బహిరంగ సభలో మంత్రి రాజ్ నాథ్ సింగ్ పాల్గొన్నారు. దేశం సురక్షితమైన చేతుల్లో ఉందని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. జమ్మూ కశ్మీర్ నుంచి ఆర్టికల్ 370ని తొలగించినప్పటి నుంచి వేర్పాటువాదం, రాళ్ల దాడి వంటి ఘటనలు జరలేదని చెప్పారు. కశ్మీర్ ప్రశాంతంగా ఉందని, తమనూ కశ్మీర్‌లో భాగం చేయాలని పీఓకే ప్రజలు చెప్పే అవకాశం ఉందని రాజ్ నాథ్ వివరించారు. ఇటీవల అరుణాచల్ ప్రదేశ్‌లోని పలు ప్రాంతాల పేర్లను చైనా మార్చేసింది. ఇది తీవ్ర దుమారం రేపింది. పేర్లు మార్చినంత మాత్రానా చైనాకు ఒనగూరేది ఏమీ లేదని భారత మంత్రులు ఘాటుగా స్పందించారు. చైనా స్థలాల పేర్లను భారత్ మారిస్తే అవి భారత్‌గా మారతాయా అని రాజ్ నాథ్ సూటిగా ప్రశ్నించారు.

# ఆర్టికల్ 370ని మార్చే ధైర్యం చేయకండి

### కాంగ్రెస్‌కి అమిత్ షా హెచ్చరిక

**మాండ్లా,ఏప్రిల్11:** కేంద్ర హెూంమంత్రి అమిత్ షా కాంగ్రెస్ పార్టీపై విరుచుకుపడ్డారు. గురువారం మధ్యప్రదేశ్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయన, ఓ ప్రచార సభలో మాట్లాడుతూ.. "ఆర్టికల్ 370ని మార్చడానికి ధైర్యం చేయవద్దు" అని కాంగ్రెస్‌ని హెచ్చరించారు. జమ్మూ కాశ్మీర్లో ఆర్టికల్ 370 రద్దు నిర్ణయం బీజేపీ కార్యకర్తలు, ప్రధాని మోడీ నిర్ణయమని చెప్పారు. కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రాలేదని, ఒక వేళ యాదృచ్ఛికంగా అదే జరిగితే ఆర్టికల్ 370ని మార్చడానికి ధైర్యం చేయవద్దని, కాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగమని, మీ బుజ్జగింపు రాజకీయాలు ముగిశాయని అమిత్ షా అన్నారు.మధ్యప్రదేశ్ మాండ్లాలో జరిగిన బహిరంగ ర్యాలీలో మాట్లాడిన షా.. దేశంలో గిరిజనుల అభివృద్ధికి బీజేపీ ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని అన్నారు. గత 10 ఏళ్లలో ముఖ్యంగా గిరిజనుల కోసం ప్రధాని మోడీ తీసుకువచ్చిన కేంద్ర పథకాలను హైలెట్ చేశారు. గిరిజనుల ఆధార్య దైవం బిర్సాముండా పుట్టిన రోజున 'జన్‌జాతీయ గౌరవ్ దివాస్'గా జరుపుకోవాలనేది ప్రధాని మోడీ ఆలోచన అన్నారు. మొదటి జనజాతీయ గౌరవ్ దివాస్‌ని మధ్యప్రదేశ్ (నవంబర్ 15, 2021న) జరుపుకున్నారని, గిరిజనుల కోసం పెసా చట్టాన్ని బీజేపీ అమలు చేసిందని అమిత్ షా చెప్పారు.

# తెలంగాణలో హిందూ వ్యతిరేక ద్వేష ప్రచారం

### మండిపడ్డ బిజెపి అద్యక్షుడు కిషన్ రెడ్డి

**హైదరాబాద్,ఏప్రిల్11:** కాంగ్రెస్ పార్టీ, ఎంఐఎంలు కుమక్కు రాజకీయాలు చేస్తున్నాయని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి ఆరోపించారు. అధికార పార్టీకి అండగా ఉండడం ఎంఐఎంకు అలవాటేనని అన్నారు. గత చరిత్ర తీసుకుంటే ఇది తెలుస్తుందన్నారు. ఎవరు అధికారంలో ఉన్నా ఎంఐఎం అటువైపే ఉంటుందని అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో వివిధ పార్టీలకు చెందిన నేతలు ఆ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ తీసుకు వస్తానన్నా మార్పు ఏమైందని ప్రశ్నించారు. ప్రజల జీవితాల్లో మార్పు రాలేదు.. కానీ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల్లో మార్పు వచ్చిందని ఆయన వ్యంగ్యంగా అన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి కొండ సురేఖ





**వరంగల్ సిటీ**

నేడు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని 39 వ డివిజన్లో గల ఈద్గా లో ముస్లిం సోదరులు పవిత్ర రంజాన్ వేడుకలు వీరికి గౌరవ మంత్రివర్యులు శ్రీమతి శ్రీ కొండా సురేఖ మురళీధర్ రావు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ మత సామరస్యం గల స్నేహపూర్వక ప్రపంచాన్ని అందివ్వాలని అల్లాని కోరుకున్నారు ముస్లిం సోదరులకు అల్లా అండగా ఉంటూ వారికి సుఖ సంతోషాలు అందజేయాలని ప్రార్థన చేశారు ఈ కార్యక్రమంలో వరంగల్ కాంగ్రెస్ పార్లమెంటు అభ్యర్థి శ్రీమతి కడియం కావ్య పాల్గొన్నారు మంత్రివర్యులు శ్రీమతి సురేఖ మేడం డివిజన్ నాయకులు అందర్నీ ఆప్యాయంగా పలకరించారు ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు షేర్ల కిషోర్ సీనియర్ నాయకులు సిద్ధం రామన్న గుడి కందుల క్రాంతి మాజీ కార్పొరేటర్లు బాసాని శ్రీనివాస్ మేడిది మధుసూదన్ రజిత ఆకుల కుమారస్వామి. మొటికే సురేష్. సింగారపు సురేష్. జూల కిరణ్ కంచి మనోహర్ కన్ని బోయిన సునీత . వల్లకాట్ల ధనలక్ష్మీ బోరిగం నర్సింగ్ మరియు కాంగ్రెస్ శ్రేణులు కార్యకర్తలు పాల్గొన్నారు

## వైభవోపేతంగా అమ్మవారి ఊరేగింపు

### నయనానందకరంగా మహిళల కోలాట నృత్యం





**బూర్గంపహాడ్: ఏప్రిల్, 11**

బూర్గంపాడు మండలం సారపాక గాంధీనగర్ లో శ్రీ కనకదుర్గ అమ్మవారి 4వ వార్షికోత్సవ (పొంగళ్ళ జాతర మహోత్సవం) దిగ్విజయంగా ముగించుకొని గురువారం అమ్మవారి ఊరేగింపు గాంధీనగర్ మొదలుకొని రాజీవ్ నగర్ మీదుగా సారపాక పురవీధుల్లో ఊరేగింపు కొనసాగించారు. వాడవాడలా మహిళలు అమ్మవారి ఊరేగింపు వాహనం ముందు కలశాలతో జలాభిషేకం చేస్తూ మమ్మల్ని సల్లంగా సూడమని వేడుకున్నారు. అమ్మవారి ఊరేగింపు వాహనం ముందు మహిళలు కోలాటా న్రుత్యం నయనా నందకరంగా నిలిచింది. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు వెల్లి మోహన శర్మ మాట్లాడు తూ ప్రతీ ఏటా జరిగే అమ్మవారికి పొంగళ్ళ జాతరకు ఈ ఏడు ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్ ఘడ్ నుంచి కూడా మహిళలు పాల్గొని పొంగళ్ళూ నివేదించి పూజలు చేశారని, ఈ మహాజాతర రోజుల్లో భక్తులకు అన్నదానం తోపాటు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మా కమిటీ వాళ్లు అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. ఈ అమ్మవారికి పొంగళ్ళ నివేదనతో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, కోరిన కోరికలు నెరవేరుతాయనా అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చ కులు వెల్ది శివసాయి కుమార్ శర్మ కమిటీ సభ్యులు అజ్మేర రాంజీ,పప్పు కుమార్ స్వామి, సిలి వేరు శ్రీనివాస్ రావు,సిలివేరు ఆంజనేయులు, నాగులవంచ రమేష్, భుక్య రమేష్, కర్రి జగనా ధరావు,పాలిన రమేష్, కానూరిమోహనరావు, మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మండలంలో తొలిసారి పర్యటించిన కలెక్టర్









**అన్నపురెడ్డిపల్లి ఏప్రిల్ 11//**

గురువారం అన్నపురెడ్డిపల్లి మండలంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా తొలిసారిగా సుడిగాలి పర్యటన చేశారు. ముందుగా మండల పరిధిలో గల గుంపెన గ్రామం లో సొసైటీ గోడౌన్ వద్ద ధన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామస్తులతో మాట్లాడుతూ గడుస్తున్నది ఎండాకాలం కనుక ప్రజలతో మాట్లాడుతూ నిటి సదుపాయం ఎలా ఉంది అని కనుక్కోవడం జరిగింది. గ్రామాలలో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి లేదా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని అట్టి సమస్యను సత్వరమే పరిష్కరించేలా కృషి చేస్తామని హమి ఇవ్వడం జరిగింది. రాజాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి. రైతుల సమస్యలను అడిగి తెలుసుకొని అట్టి సమస్యలను సత్వరమే పరిష్కరించేలా సంబంధిత అధికారుల ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ జగదీశ్వర్ ప్రసాద్, మండల ఎంపీడీవో మహాలక్ష్మి, ఎస్సై సిహెచ్ చంద్రశేఖర్, జిల్లా, మండల, అధికారులు. రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రావ్ నివాళులర్పిస్తున్న డాక్టర్ ఉప్పు రవీందర్ పటేల్

**హైదరాబాద్:** బాబు జగ్జీవన్ రావ్(ఏప్రిల్ 5-1908 - జులై 6-1986) పేరొందిన స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త. రాజకీయవేత్త.బీహార్లోని వెనుకబడిన వర్గాలనుంచి వచ్చాడు.అతను బాబూజీగా ప్రసిద్ధుడు.భారత పార్లమెంటులో నలభై ఏళ్ళ పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరిం చాడు.1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించా డు.19 37లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యాడు,ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించాడు. బాపు జగ్జీవన్ రావ్ జయంతి సందర్భంగా దేశ రాష్ట్ర ప్రజలకు జయ ంతి సందర్భంగా చైర్మన్ డాక్టర్ ఉప్పు రవీందర్ పటేల్ బిసి కుల సంఘాలు మరియు ఆత్మీయ మున్నూరు కాపు కాపు బంధువుల తరపున ఇవే మా ఘన నివాళులర్పిస్తున్నము.

## తుమ్మలపెంట గ్రామంలో రంజాన్ వేడుకలు



**కొలిమిగుండ్ల, ఏప్రిల్ 11,**

కొలిమిగుండ్ల మండలంలోని తుమ్మలపెంట గ్రామంలో ముస్లిం సోదరులైన బాయికాట్ బ్రదర్స్, ఇంకా తదితర ముస్లిం సోదరులు కలిసి రంజాన్ పండగ సందర్భంగా గత నెల రోజుల నుండి కటోరమైన ఉపవాసంతో ఉంటూ ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో తమకు ఇష్టమైన దేవుడు అల్లాను ప్రేమతో పూజించుకున్నారు. ఇంకా మండలంలోని పలు గ్రామాలలో కూడా రంజాన్ వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు.

## రాంకో సిమెంట్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం...





**కొలిమిగుండ్ల, ఏప్రిల్ 11,**

కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని స్థానిక శివాలయం ముందర రాంకో సిమెంట్ వారి ఆధ్వర్యంలో ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరాన్ని గురువారం నాడు నిర్వహించారు. పలు రకాల వ్యాధులతో బాధపడుతున్న 150 మంది రోగులకు బిపి షుగర్ ఇంకా తదితర వ్యాధులకు డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రతినెల కొలిమిగుండ్ల మండలంలోని పలు గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రజల ఆరోగ్యమే మా లక్ష్యమని రాంకో సిమెంట్ ప్రతినిధులు అన్నారు.

## కడియం కావ్య కాదు

### మహమ్మద్ కావ్య నజరుద్దీన్: ఆరూరి




**వరంగల్ :** కాంగ్రెస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి కావ్యకి ఈ ప్రాంతంతో ఉన్న సంబంధం ఏంటో చెప్పాలని వరంగల్ బీజేపీ ఎంపీ అభ్యర్థి ఆరూరి రమేశ్ డిమాండ్ చేశారు. ఆమె కడియం కావ్య కాదని, మహమ్మద్ కావ్య నజరుద్దీన్ అని అన్నారు. ఆమె అత్తగారి ఊరు గుంటూరు అని.. అక్కడి వాళ్లకి వరంగల్ పార్లమెంటు టికెట్ అవసరం ఏంటో ప్రజలు ఒక్కసారి ఆలోచించాలని కోరారు.

## రంజాన్ వేడుకల్లో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ





**వరంగల్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గంలో నిర్వహించిన రంజాన్ వేడుకల్లో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ గారు పాల్గొన్నారు. ఖిలా వరంగల్, పోతన నగర్ ఈద్గాల్లో ముస్లింల సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ





సందర్భంగా మంత్రి సురేఖ గారు ముస్లిం సోదర, సోదరీమణులను ఉద్దేశించి ప్రసంగించారు. నెల రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు చేపట్టి నేడు పండుగ జరుపుకుంటున్న ముస్లిం సోదర, సోదరీమణులందరికీ మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముస్లింల అభ్యున్నతికి, వారి సంక్షేమానికి కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. మంత్రిగా ఈద్గా ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొనటం సంతోషాన్నిచ్చిందని అన్నారు. రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అల్లాను ప్రార్థించినట్లు మంత్రి తెలిపారు. స్పృహ తప్పిన బాలుడికి మంత్రి సురేఖ సపర్యలు

పోతన నగర్ ఈద్గాలో ప్రార్థనలు జరుగుతున్న సమయంలో ఎండ తీవ్రతతో స్పృహ తప్పిపోయిన బాలుడికి మత్రి సురేఖ సపర్యలు చేశారు. కూల్ డ్రింక్ తాగించి, బాలుడు కోలుకున్న తర్వాత రంజాన్ శుభాకాంక్షలు తెలిపి, కాసేపు ముచ్చటించారు.ఉర్సు దర్గా పీఠాధిపతి ఆతిథ్యాన్ని స్వీకరించిన మంత్రి సురేఖ రంజాన్ పండుగను పురస్కరిం చుకొని మంత్రి కొండా సురేఖ ఉర్సు దర్గా పీఠాధిపతి ఉబేద్ బాబా గారి నివాసంలో ఆతిథ్యాన్ని స్వీకరించారు. ఉర్సు దర్గా పీఠాధిపతి ఉబేద్ బాబా, వారి తండ్రి నవీద్ బాబా, ఇతర కుటుంబ సభ్యులకు మంత్రి సురేఖ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రంజాన్ ప్రత్యేక వంటకమైన షీర్ ఖుర్మాను మంత్రి సురేఖ స్వీకరించారు. ఖుర్షీద్ హొటల్ యజమాని ఇంట్లో మంత్రికి ఆతిథ్యంఅనంతరం మంత్రి సురేఖ మండిబజార్ లోని ఖుర్షీద్ హొటల్ యజమాని ఖుర్షీద్ ఆహ్వానం మేరకు వారి ఇంటిని సందర్శించి, ఆతిథ్యాన్ని స్వీకరించారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని ఖుర్షీద్ కుటుంబ సభ్యులు మంత్రిగారికి సాదర స్వాగతం పలికి, నూతన వస్త్రాలను ప్రదానం చేశారు. మంత్రి సురేఖ వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, తెలంగాణ ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ సిరిసిల్ల రాజయ్య, కడియం కావ్య తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్లలో గెలుపు నాదే..

### కొండా విశ్వేశ్వర్ రెడ్డి ధీమా

**హైదరాబాద్,ఏప్రిల్11:** చేవెళ్లలో బిజెపి జెండాను ఎగరవేస్తానన్నారు ఆ పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా ఆయన చేవెళ్ల నియోజకవర్గం లో పర్యటించారు. చేవెళ్ల మండలంలోని పామెన, కందవాడ, పల్గుట్ల, మొయినాబాద్ మండలంలోని నక్కలపల్లి, కేతిరెడ్డిపల్లి, వెంకటాపూర్ గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. తాను ఎంపీగా గెలిచిన వెంటనే ప్రజలందరి సమస్యను పరిష్కరిస్తానని కొండా విశ్వేశ్వర్ రెడ్డి భరోసా ఇచ్చారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు గ్యారంటీలకు పేరు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం, సంక్షేమ పథకాలు కాళేశ్వరం ప్రాజెక్టు పేరు చెప్పి కెసిఆర్ తెలంగాణ ప్రజలను నిలువు నా మోసం చేశారని విమర్శించారు. సార్వత్రిక ఎన్నికల్లో నరేంద్ర మోడీ విజయం ఖాయమని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ కి దేశంలో రాజకీయంగా ఎదురులేదని ఆయన మూడోసారి ప్రధాని కావడం ఖాయమన్నారు. ప్రజా ఆశీర్వాద యాత్రలో చేవెళ్ల బిజెపి కన్వీనర్ కేఎస్ రత్నం, చేవెళ్ల మొయినాబాద్ మండలాల పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి అభిమానులు, అనుచరులు పాల్గొన్నారు.రంజాన్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు బిజెపి చేవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా చేవెళ్ల మండలం కందవాడ గ్రామంలో పర్యటించిన ఆయన స్థానిక మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మోడీ పాలనలో ప్రజలంతా మతసామరస్యంతో కలిసిమెలిసి జీవించారని ఆయన కొనియాడారు. రంజాన్ పర్వదినం ముస్లిం సోదరుల జీవితాల్లో సుఖ సంతోషాలను తీసుకురావాలని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆకాంక్షించారు.

## ఇజ్రాయెల్ ప్రధాని తప్పు చేస్తున్నారు

**బెంజమిన్ నెతన్యాహు వైఖరిని అంగీకరించబోము**

**జో బైడెన్ ఘాటు వ్యాఖ్యలు**

**ఇజ్రాయెల్ వైఖరిని తప్పుపట్టిన అమెరికా**

**గాజా,ఏప్రిల్11:** గాజాపై ఇజ్రాయెల్ జరిగిస్తున్న మారణ హోమాన్ని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తప్పు చేస్తున్నారని విమర్శించారు. ఆయన వైఖరిని ఏ మాత్రం అంగీకరించబోమని తేల్చి చెప్పారు. ఆరు లేదా ఎనిమిది వారాల పాటు తక్షణమే కాల్పుల విరమణ ప్రకటించాలని ఇజ్రాయెల్‌ను కోరారు. ఈ సమయంలో శరణార్థులకు ఆహారం, ఔషధాలను సరఫరా చేయొచ్చు అని జో బైడెన్ చెప్పుకొచ్చారు. గత వారం జరిగిన డ్రోన్ దాడిలో వరల్డ్ కిచెన్ సెంటర్ స్వచ్ఛంద సంస్థలో పనిచేస్తున్న ఏడుగురు మరణించారు. ఈ ఘటనపై అగ్రరాజ్యం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. జోర్డాన్, సౌదీ, ఈజిప్ట్ దేశాలు కూడా సహాయం, ఆహారం పంపేలా నిత్యం వారితో సంప్రదింపులు జరుపుతున్నట్లు బైడెన్ తెలిపారు. వారు కూడా దీనికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. గాజాలోని ప్రజలకు ఔషధాలు, ఆహార సరఫరాలో ఎటువంటి రాజీ ఉండదని చెప్పారు. మరోవైపు శ్వేతసౌధం స్పందిస్తూ సంధి కోసం ఇజ్రాయెల్ కొన్ని చర్యలు తీసుకొందని వెల్లడించింది. కానీ హమాస్ వైపు స్పందన మాత్రం అంత ప్రోత్సాహకరంగా లేదని పేర్కొంది. ఇజ్రాయెల్ ప్రభుత్వం దీనిపై స్పందిస్తూ అమెరికా, ఐక్య రాజ్య సమితి డిమాండ్ చేసిన విధంగానే గాజాలోకి సరఫరాలను పెంచామని వివరించింది. తాము వీటికి ఎటువంటి ఆటంకాలను సృష్టించడం లేదని తెలిపింది. సోమవారం 468 ట్రక్కులు, మంగళవారం 419 ట్రక్కుల సామగ్రిని తరలించినట్లు చెప్పింది.సిరియా కేంద్రంగా పనిచేస్తున్న లెబనాన్‌కు చెందిన హిజ్బుల్లా స్థావరాలపై దాడులు చేసినట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది. బుధవారం ఉదయం జరిపిన ఈ వైమానిక దాడుల్లో కీలక స్థావరాలు, సైనిక మౌలికవసతులను ధ్వంసం చేసినట్లు వెల్లడించింది. దీనికి సంబంధించిన ఓ వీడియోను ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ విడుదల చేసింది. ఇక తాజాగా జరిపిన దాడుల్లో హమాస్ ముఖ్యనేత ఇస్మాయిల్ హనియేష్ కుమారులు ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఇస్మాయిల్ తీవ్ర షాక్‌కు గురయ్యారు. పగ, ప్రతీకారాలతో తన ముగ్గురు పిల్లలను మరో ముగ్గురు మనవళ్లను ఇజ్రాయెల్ అత్యంత దారుణంగా హత్య చేసిందని ఇస్మాయిల్ వాపోయారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**ఏప్రిల్ 11 వరంగల్ సిటీ** స్థానిక 40వ డివిజన్ నందు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్లి రవి హాజరై పూలే విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ప్రజలు పాల్గొన్నారు

## భూలక్ష్మి శ్రీలక్ష్మి నాభిశిల బొడ్రాయి తిరుగువారం ఉత్సవాలు



**ఏప్రిల్ 11 వరంగల్ సిటీ**

స్థానిక 32 33వ డివిజన్ నందు గత వారంలో జరిగిన బొడ్రాయి ప్రతిష్టాపనలో భాగంగా నేడు తిరుగు వారం పండుగ నిర్వహించుకోవడం జరిగింది ఈ సందర్భంగా ఉదయం 9 గంటలకు బొడ్రాయి దేవతమూర్తులకు అభిషేకం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బొడ్రాయి కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది

## జాతోత్ శ్రీను కుటుంబాన్ని పరామర్శిన ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రు నాయక్



**ఏప్రిల్ 11 2024మహబూబాబాద్** జిల్లా నరసింహులపేట మండలం ఎర్రచెక్రు తండకి చెందిన మృతుడు జాతోత్ శ్రీను(46) వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి భార్య జాతోత్ మాలి మరియు కుమారులు మోహన్ అశోక్ స్వరూప వార్లకు అండగా ఉంటానని మాటఇచ్చి ఏళ్ల వేళల అందుబాటులో ఉంటానని వాళ్లకు బరోష ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షుడు జినికల రమేష్ ఏస్టి సెల్ అధ్యక్షులు బానోత్ దస్రు నాయక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దసరోజు రాజశేఖర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు గుగులోత్ వీరన్న ఉప సర్పంచ్ జాతోత్ నాగేష్ సీనియర్ నాయకుడు రామకృష్ణ,రమేష్,గుడ్డేది శంకర్, గుగులోత్ లచ్చు,జాతోత్ మోహన్, జాతోత్ రాజేష్,జాతోత్ నరేష్ జాతోత్ మహేందర్ మరియు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే 198 వ జయంతి వేడుకలు



**జూలూరుపాడు ఏప్రిల్, 11:** జూలూరుపాడు మండల కేంద్రలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిలోద్ధరణకు కృషి చేసిన సంఘ సంస్కర్త , మనమంతా దేవుని సంతానం, దేవుని దృష్టిలో మనమందరం సమానం, బెద భావాలు మనం సృష్టించుకున్నవె అన్నారు. పూలే తన అనుచరులతో కలిసి దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ ను ఏర్పాటు చేశాడు, అణగారిన వర్గాల అభ్యున్నతికి కోసం పనిచేసిన ఈ సంఘంలో అన్ని మతాలు, కులాలు ,ప్రజలు కూడా చేరవచ్చు, తక్కువ కుల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాలకు ప్రసిద్ధి చెందాడు, పూలే బాలికల కోసం మొదటి పాఠశాలను పూణేలో ప్రారంభించాడు, పూలె వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించాడు అంతటి మహొన్నత వ్యక్తి పూలె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మధుసూదన్ రావు , ధరావత్ రాంబాబు, నర్వనేని పుల్లారావు, ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు , పోతురాజు నాగరాజ్ , మాచినేని సత్యం, మిరియాల కిరణ్ కుమార్, మాడుగుల నాగరాజ్ , లక్ష్మి, జ్యోతి , సుమలత, వేల్పుల రమేష్, పనితి వెంకటేశ్వర్లు, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జూలూరుపాడు లో ఘనంగా ఈద్-ఉల్-ఫితర్



**జూలూరుపాడు ఏప్రిల్,11:** జూలూరుపాడు మండలంలోని ముస్లిం సోదరులు నెల రోజులు కఠిన ఉపవాస దీక్షల అనంతరం గురువారం రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులందరూ ఉదయం 8 గంటలకే జూలూరుపాడు మండల కేంద్రంలోని ఈద్గా వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు ( నవాజ్ )నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ళ వెంకటరెడ్డి ముస్లిం సోదరులను కలుసుకొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి తేనేటి విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మధు, వేల్పుల నరసింహారావు, నర్మినేని పుల్లారావు, పోతురాజు నాగరాజు, కిరణ్, రామ్ శెట్టి రాంబాబు, పనితి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను సాధిద్దాం



**జూలూరుపాడు ఏప్రిల్,11:** మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) మండల కార్యదర్శి భానోత్ ధర్మ,డివిజన్ నాయకులు ఏదులాపురం గోపాలరావు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మోదుగు రామకృష్ణ లు కోరారు. మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మండల కేంద్రంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ స్వాతంత్రం రాకమునుపే మహారాష్ట్రలో బ్రాహ్మణ మనువాద భావజాలానికి వ్యతిరేకంగా పూలే కృషి చేశారని కొనియాడారు. నిమ్న వర్గాలకి చదువు నేర్పేందుకు స్వయంగా పాఠశాల ఏర్పాటు చేసే విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దారని అన్నారు.పూలే తన భార్య అయిన సావిత్రిబాయికి చదువు నేర్పి దళిత మహిళలకు పాఠశాలలను ఏర్పాటు చేసి దేశానికి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయరాలిని అందించిన గొప్పవాడని కీర్తించారు. సమాజంలో ఉన్న కుల అంతరాలకు వ్యతిరేకంగా సత్యశోధకు సమాజాన్ని ఏర్పాటు చేసి జీవితాంతం కుల మతాలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన యోధుడు జ్యోతిరావు పూలే ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరు ఆయన అడుగుజాడల్లో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా నాయకులు ప్రభాకర్, సొంతవరపు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్న ముస్లిం సోదరులు



**అన్నపురెడ్డిపల్లి ఏప్రిల్ 11//**అన్నపురెడ్డిపల్లి మండల వ్యాప్తంగా గురువారం రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదర, సోదరీమణుల, ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు జరుపుకున్నారు. ముస్లిం సోదరులు నెలరోజుల కఠిన ఉపవాసాల అనంతరం గురువారం రంజాన్ పర్వదినం సందర్భంగా ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు( నవాజ్)నిర్వహించారు. మహిళలు వారి వారి ఇళ్లల్లో పూజా కార్యక్రమంలో నిర్వహించుకొని ఈద్ ముబారక్ ( పండుగ శుభాకాంక్షలు) తెలియపరచుకున్నారు.

పండుగ మంచి ఎండాకాలంలో రావటం కనుక ఆయా సంబంధిత మసీదుల కుల పెద్దల (సదర్లు) ఆధ్వర్యంలో ఈద్గాల వద్ద టెంటు మజ్జిగ నీటి సదుపాయం ఏర్పాటు చేశారు. వచ్చిన వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సదుపాయాలు ఏర్పాటు చేశారు. అనంతరం ఆయా మసీదుల మౌళి సప్ లు (అయ్యగారు) మాట్లాడుతూ ముస్లిం సోదరులకు ఇది అత్యంత పవిత్రమైన పండుగ కనుక ప్రతి మానవుడు ఇస్లాం పద్ధతిలో నడిచి మంచి పేరు తీసుకొస్తున్నారని వారు పేర్కొన్నారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి పండుగ శుభాకాంక్షలు తెలియపరిచారు.

## రైతాంగ సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటం చేసేది ఏఐకేఎస్ మాత్రమే

### తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఉకంటి రవి కుమార్

**ములకలపల్లి ఏప్రిల్ 11 :-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండల కేంద్రంలో దేశవ్యాప్తంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్య పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటం చేసేది ఏ ఐ కె ఎస్ మాత్రమేనని తెలంగా ణరైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఉకంటి రవి కుమార్ అన్నారు. గురువారంవారం ముల కలపల్లి మండల కేంద్రం



లో అఖిలభారత కిసాన్ సభ (ఏ ఐ కె ఎస్ ) దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1936 ఏప్రిల్ 11 న వలస పాలన కు , భూస్వామ్య పీడనకు, కంపెనీ వ్యవసాయ కు వడ్డీ వ్యాపారుల దోపిడీ కి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పెల్లుబికిన రైతుల పోరాటం సంఘటిత పర్చే క్రమం లో ఉత్తర ప్రదేశ్ లక్నో వేదికగా అఖిల భారత కిసాన్ సభ ఆవిర్భావం జరిగింది అని అన్నారు, సాగు దారులకు భూములు పై హక్కు డిమాండ్ ను జాతీయ డిమాండ్ గా మార్చింది అని అన్నారు ప్రపంచ ఖ్యాతిని పొందిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, బెంగాల్ తెబాగ రైతాంగ పోరాటం, కేరళ ఉన్నప్ప వాయిలార్ రైతాంగ పోరాటం, మహారాష్ట్ర వర్లి ఆదివాసీ గిరిజన రైతాంగ పోరాటాల్లో అఖిల భారత కిసాన్ సభ భాగస్వామి అన్నారు, ప్రస్తుత దేశం లో కార్పొరేట్ వ్యవసాయం కు వ్యతిరేకంగా జరుపుతున్న పోరాటం లో అఖిల భారత కిసాన్ సభ ముఖ్య భాగస్వామి అని అన్నారు. ఈ సందర్భంగా ఏ ఐ కేస్ జెండాను తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి ఉకంటి రవికుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమము లో వర్సా శ్రీరాములు, గడ్డం వెంకటేశ్వర్లు, కుర్సం ముత్యాలు,అమర్నాథ్,బిబినేని గడ్డయ్య, నాగరాజు, గణేష్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ, స్నేహం, సామరస్యానికి ప్రతీక రమజాన్

ప్రేమను పంచండి..స్వార్ధాన్ని వీడండి – కుల మతాల మధ్య చిచ్చు పెట్టే శక్తులను మట్టి కరిపించాలి – ఈదుల్ ఫిత్ర్ వేడుకల్లో ఉస్మాన్ ఖాన్ ఘనంగా 'ఈద్ ' వేడుకలు.



**ములకలపల్లి ఏప్రిల్ 11/** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం జగనాధపురం గ్రామంలో ప్రేమ, స్నేహం, సామరస్యం, సోదర భావాలకు ప్రతీక రమజాన్ పర్వదినమని ప్రముఖ పాత్రికేయులు యండి. ఉస్మాన్ ఖాన్ అన్నారు. గురువారం జగన్నాధపురంలో జరిగిన 'ఈద్ ' వేడుకల్లో ఉస్మాన్ ఖాన్ మాట్లాడుతూ... సమాజంలో మానవుల మధ్యప్రేమ, సమానత్వం, సోదరభావం, ఐక్యత, సామరస్యం, పరస్పర అవగాహన పెంపొందాలన్నారు. మానవులు పరస్పరం ఒకరినొకరు ప్రేమించుకోవాలని, ఒకరినొకరు అర్థం చేసుకోవాలని, మనసులోని కల్మషాన్ని కడిగేసి, గుండెలనిండా ప్రేమను నింపుకోవాలని సూచించారు. ఎవరికి కష్టమొచ్చినా స్పందించాలనీ, సంతోషంలో అందరినీ భాగస్వాముల్ని చేయాలన్నారు. రమజాన్ మాసంలో అలవరచుకున్న ప్రేమ, సహనం, త్యాగం, పరోపకారం లాంటి సుగుణాలను మిగతా పదకొండు నెలల్లో కూడా ఆచరించాలన్నారు. దేవుడు మానవాళిపై కురిపించిన అనుగ్రహాలన్నిటిలో పవిత్రఖురాన్ అవతరణ గొప్ప అనుగ్రహమన్నారు. మానవుడి భౌతిక అవసరాలకోసం సృష్టిలో అనేక ఏర్పాట్లు చేసినదైవం, వారి పారలౌకిక సాఫల్యానికి ఖురాన్ ద్వారా మార్గదర్శనం చేశాడని, రమజాన్ మాసంలో నెలరోజులపాటు ఉపవాస దీక్షలతో కూడిన శిక్షణ ఇచ్చాడని చెప్పారు. రమజాన్ లో అలవరచుకున్న క్రమశిక్షణను మిగతా జీవితంలో ఆచరించాలని తన సందేశంలో సూచించారు. ఉపవాసాలవల్ల పేదవారి ఆకలిబాధలు తెలుస్తాయన్నారు. సమాజంలోని పేదసాదల పట్ల బాధ్యతతో మసలుకోవాలన్నారు. పరుల కష్టసుఖాల్లో పాలుపంచుకొని మేమున్నామన్న భరోసా కల్పించాలన్నారు. ప్రతిఒక్కరూ ధర్మాన్ని ఆచరించడానికి ప్రయత్నిస్తే చెడులు, దుర్మార్గాలు గణనీయంగా తగ్గిపోతాయన్నారు. ప్రేమ, పరోపకారం, సామరస్యానికి ప్రతీక అయిన రమజాన్ స్ఫూర్తి నిరంతరం కొనసాగాలన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా సమాజంలోని దుర్మార్గాలు, ఉన్మాదాలకు వ్యతిరేకంగా గళం విప్పాలన్నారు. నేడు దేశంలో నెలకొన్న పరిస్థితులపట్ల అవగాహన పెంచుకోవాలని, మతోన్మాద, ఫాసిస్టు శక్తుల దూకుడుకు అడ్డుకట్ట వేయాలన్నారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, సెక్యులరిజాన్ని, మానవతా విలువల్ని గౌరవించే వ్యక్తులు, సంస్థలు, పార్టీలను బలోపేతం చేయాలని, కులాల మధ్య మతాలమధ్య చిచ్చుపెట్టి, మతోన్మాదాన్ని రెచ్చగొట్టి రాజకీయ లబ్ది పొందాలనుకునే మతోన్మాద భావజాలం కలిగిన వ్యక్తులను, సంస్థలను, పార్టీలను నిలువరించాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో మండల కోఆప్షన్ మెంబర్ జబ్బార్ , జాఫర్, తాహెర్ బాబా, సుభానీ, బషీర్, రహీం, అబ్దుల్లా, అజీజ్ , హసన్, జాని, యాఖూబ్, వాజిద్, జునైద్, జానీ, జమాల్, షబ్బీర్ , బాజీబాబా, సమీవుల్లా, ఉబైద్ ,తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

### హక్కుల కోసం పోరాడిన ఘనుడు మహాత్మ జ్యోతిరావు పూలే



**ములకలపల్లి ఏప్రిల్ 11/** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండల కేంద్రంలో భారత ప్రధాన సామాజిక తత్వవేత్త మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం సిపిఎం పార్టీ కార్యాలయం లో పూలే చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.సామాజిక తత్వవేత్త ఉద్యమకారుడు సంఘ సేవకుడైన పూలే మహారాష్ట్రకు చెందిన వాడు ఆయన భారత దేశంలో కులావివక్షకు వ్యతిరేకంగా కోట్లాది ప్రజానీకం కోసం పేద అణగారిన అంటరాని ప్రజల హక్కుల కోసం పోరాడారని అన్నారు.సమాజంలో సగ భాగంగా ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందకపోతే సమాజం అభివృద్ధి చెందదని పూలే భావించి తెలుగు స్త్రీలు విద్యావంతులు కావాలని 1948 ఆగస్టులో బాలికలకు పాఠశాల స్థాపించాడని అన్నారు.ఈ పాఠశాలలలో అన్ని కులాలకు ప్రవేశం కల్పించడం అస్పృశ్యులకు కూడా బోధించవలసి రావడంతో ఉపాధ్యాయులే వారు ముందుకు రాలేదు చివరకు జ్యోతిరావు పూలే తన భార్య సావిత్రి సావిత్రి బాయి పూలే కు విద్య నేరపించి మెట్టమెధటి ఉపాధ్యాయురాలు చేసి సమాజంలో మహిళలు కు విద్య అందించాల

ఆని అన్నారు.కుల నిర్మూలన అంటరానితనం సమాజ దోపిడీ వ్యతిరేకంగా మహాత్మా జ్యోతిరావు పూలే ఉద్యమించారని మహాత్మ జ్యోతిరావు పూలే ఉద్యమ స్ఫూర్తితో ఉద్యమించాలని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వూకంటి రవికుమార్,నిమ్మల మధు,గడ్డం వెంకటేశ్వర్లు,వర్సా శ్రీరాములు,కుర్సం ముత్యాలు,అమర్నాథ్ సున్నం నాగులు,తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ వేడుకలో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ అంజి



**ములకలపల్లి ఏప్రిల్ 11/** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండల కేంద్రం లో జరిగిన రంజాన్ వేడుకలో పాల్గొన్న ములకలపల్లి మాజీ జడ్పీటీసీ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల అంజి లి ఆయన మాట్లాడుతూ నెల రోజులు ఎంతో నిష్ఠ తో ఉపవాసాలు(రోజా) ఉండి.. ఆకలిదప్పుల విలువ తెలుసుకొని.. పవిత్రంగా జరుపుకునే ఈద్ ఇదని పేర్కొన్నారు. సహనం, త్యాగం, జాలి, దయ, సేవాగుణాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలనే దృఢ సంకల్పంతో..పిల్లలు, యువతకు దిశా నిర్దేశం చేసిన మాసం ఇదని తెలిపారు. మహమ్మద్ ప్రవక్త (స) ఆదేశానుసారం.. అనాది నుంచి నేటి వరకు ఫిత్రా పేరిట ఆహారం, వస్త్రాలు, నగదు రూపంలో పేదలకు సాయం చేస్తూ వస్తోన్న సంప్రదాయం ఎంతో గొప్పదని ఆయన అభివర్ణించారు. అంతటా ఈద్గాలు, మసీదులలో ప్రత్యేక ప్రార్థనల నడుమ లిరంజాన్ పండుగను సంబరంగా జరుపుకోవాలని, ఈద్ ముబారక్ ఆత్మీయ శుభాకాంక్షలతో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. అయన వెంట కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు, షేక్ జహీర్, గాడి తిరుపతి రెడ్డి, శనగపాటి రవి , మైనారిటీ మండల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలకు అత్యంత ముఖ్యమైన పండుగలలో రంజాన్

## ప్రపంచ మానవాళి శాంతి కోసం ఆయురారోగ్యాల కోసం ప్రార్థనలు చేస్తారని



**వరంగల్ ప్రతినిధి** ఆ అల్లాహ్ వారి ప్రార్థనలను మన్నించి మానవాళిసుఖ సంతోషాల తో జీవితం గడపాలని
రంజాన్ పండుగ సందర్భంగా వరంగల్ జెమినీ థియేటర్ వద్ద ఉన్న ఈద్గా లో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేసిన మంత్రి కొండ సురేఖ, హనుమకొండ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య, సిరిసిల్ల రాజయ్య ఈ పవిత్రమైన రంజాన్ మాసం పర్వదినం సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ముస్లిం సోదరి సోదరులందరికీ హృదయపూర్వక రంజాన్ పండుగ శు భాకాంక్షలు.ఎన్నికల కోడ్ రావడం వల్ల ప్రభుత్వం తరఫున సదుపాయాలు ఏమి చేయలేకపోయాము.40 రోజులు ఎంతో నిష్టతో చిన్న నుండి పెద్ద వరకు అందరు ఉపవాసం చేయడం చాలా విశేషంమతాలకు కులాలకు అతీతంగా రంజాన్ పండుగను జరుపుకోవడం జరుగుతుంది.ఈరోజు ఒక ప్రత్యేక హోదాలో ఈద్గా కి రావడం చాలా సంతోషాన్ని ఇచ్చింది అల్లాను స్మరించుకునే అవకాశం నాకు రావడం చాలా సంతోషం రంజాన్ పండుగ మన బ్రతుకులలో కొత్త వెలుగులు నింపాలని



కోరుకుంటున్నాను.ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు ముస్లిం మైనారిటీ పెద్దలు సీనియర్ నాయకులు సోదరీ సోదరులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మహాత్మా జ్యోతిబా పూలే సామాజిక-సాంస్కృతిక సంస్కరణలకు, సాంఘిక సమానత్వాన్ని ప్రోత్సహించడాని చేసిన సేవలకు నిరంతరం గుర్తుండిపోతారు- ఓయూ వీసీ ప్రో"దండెబోయిన రవీందర్

**ఓయూ:** ఓయూలోని పూలే–అంబేద్కర్ సెంటర్ ఫర్ ఇంక్లూసివ్ అండ్ ఎంపవర్మెంట్ స్టడీస్ లో బి సి సెల్ %డ% మహాత్మా జ్యోతిబా పూలే రీసెర్చ్ సెంటర్ ఆధ్వర్యం లో ఎ స్ సి/ ఎస్ టి సెల్, మైనారిటీల సెల్, డా. బి.ఆర్. అంబేద్కర్ రీసెర్చ్ సెంటర్, మరియు మహ్ లకా బాయి చందా సెంటర్ ఫర్ ఉమెన్ స్టడీస్మహాత్మా జ్యోతిబా పూలే 197వ జయంతి వేడుకలను ఓయూ బి సి సెల్ %డ% మహాత్మా జ్యోతిబా పూలే రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్.చలమల్ల వెంకటేశ్వర్లు గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిదీగా ఓయూ వీసీ ప్రో"దండెబోయిన రవీందర్ విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శూద్రులను మరియు ఇతర నిమ్న కులాల ప్రజలను ఐక్యం చేయడానికి మరియు ఉద్ధరించడానికి మరియు కుల వ్యవస్థ కారణంగా ఏర్పడిన సామాజిక ఆర్థిక అసమానతలను తిప్పికొట్టడానికి సత్యశోధక్ సమాజ్ ("సత్య శోధనల సంఘం") అనే సంస్కరణ సమాజాన్ని స్థాపించారు. సమాజంలో విద్య యొక్క ప్రాముఖ్యతను కూడా నొక్కి చెప్పారు. ఓయూ బి సి సెల్ %డ% మహాత్మా జ్యోతిబా పూలే రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్.చలమల్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పూలే కేవలం శూద్ర వర్ణాల్లో అణిచివేతకు గురౌతున్న కులాల ప్రజల పక్షాన పోరాడటమే కాకుండా, అగ్రవర్ణ వితంతువుల పునర్వివాహానికి గొప్ప కృషి చేశారు. 1873లో 'గులాంగిరి', 'సేద్యగాని చర్మకోల' అనే గ్రంథాల్ని రచించారు. 'దీనబంధు' అనే పత్రికను స్థాపించి పురోహితులు చేసే దోపిడీలపై ప్రచారం చేశారు అంబేద్కర్‌తో సహా భారతదేశంలో కుల సంస్కరణల కోసం తరువాతి ఉద్యమాలకు




పూలే యొక్క కృషి మరియు రచనలు స్ఫూర్తినిచ్చాయి మరియు భారతదేశంలోని కుల వ్యవస్థ యొక్క వివక్షత ప్రభావాలను తొలగించడానికి కొనసాగుతున్న ప్రయత్నాలు నేడు అతని వారసత్వాన్ని సూచిస్తున్నాయి. గారికి ఘనమైన నివాళి అర్పిస్తూ వారి సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఓయూ లో గత సంహోత్సరం ఇదే రోజున పూలే జయ%శీ%తి 11 ఏప్రిల్ 2023 న మహాత్మా జ్యోతిబా పూలే రీసెర్చ్ సెంటర్ ప్రారభించుకొని, మహాత్మా జ్యోతిబా పూలే ప్రతిమను ఆవిష్కరించుకొని అనేక కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరిగిందని దీనికి సహకరించిన వి సి గారికి, రిజిస్ట్రార్ ఇతర యూనివర్సిటీ సిబ్బందికి డైరెక్టర్ డాక్టర్.చలమల్ల వెంకటేశ్వర్లు కృతగ్యతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ / ఎస్టీ సెల్ %డ% డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రీసెర్చ్ సెంటర్, డైరెక్టర్ ప్రో" బి . మంగు మాట్లాడుతూ ఈనెల మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా జాతీయ స్థాయి లెక్చర్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అర్జున్ రావు, కామర్స్ %డ% బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రో"శ్రీరాములు, నిజాం కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ భీమా,మహాత్మా జ్యోతిబా పూలే రీసెర్చ్ అడ్వైసర్ ప్రో". సిహెచ్.శ్రీనివాస్, పొలిటికల్ సైన్స్ హెడ్ ప్రొఫెసర్ ఆర్ చంద్రు నాయక్ ఎక్సమ్ చీఫ్ కంట్రోలర్ ప్రొఫెసర్. రాములు ప్రో".రాజేందర్, డాక్టర్ నాచగొని నర్సింహులు పాల్గొన్నారు

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిబాపూలే

## - మైసి శోభన్ బాబు టి ఎమ్ ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు

**వరంగల్ ప్రతినిధి**
నర్సంపేట పట్టణంలోని వరంగల్ రోడ్డు కూడలిలో కాకతీయ తోరణం వద్ద మహాత్మా జ్యోతిబాపూలే 197వ జయంతి సందర్భంగా టి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పూలమాలవేసి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది
ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టి ఎమ్ అర్ పి ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు మైసి శోభన్ బాబు పాల్గొని మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిబాపూలే అని కొనియాడారు సంఘసంస్కర్తగా సమాజంలో పేరుకుపోయిన కులరక్కసి అడ్డుగోడల్ని కూకటి వేళ్ళతో కూల్చి వేసి, మనుషులంతా సమానమని వెలుగెత్తి చాటిన మహోన్నతుడు జ్యోతిబాపూలే. సతీసహగమనాన్ని వ్యతిరేకించి భర్త చనిపోయిన భార్య బతికేటువంటి స్వేచ్ఛను కల్పించిన ఆదర్శమూర్తి జ్యోతిబాపూలే అని అన్నారు, స్త్రీలకు చదువు వద్దని మను ధర్మ శాస్త్రం చెపితే మను ధర్మాన్ని మంటలో కలిపి మొట్టమొదటిసారిగా వాళ్ల భార్య సావిత్రిబాయి పూలే కు చదువు నేర్పి ఆమె చేత అనేక స్కూల్ లను ఓపెన్ చేసి స్త్రీలకు చదువు నేర్పించడం జరిగింది సామాజికవేత్తగా సమసమాజ స్థాపన కోసం అహర్నిశలు కృషి చేసిన గొప్ప మనసున్న త్యాగమూర్తి జ్యోతిబాపూలే అని అన్నారు టి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు



ఆరెపల్లి బాబు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలేలు ఈ సమాజం కోసం కంకణం కట్టుకొని అనేక సేవలందించిన ఆదర్శమూర్తులని నేటి సమాజం వారిద్దరిని ఆదర్శంగా తీసుకొని సమాజంలో పేరుకుపోయిన రుగ్మతులను రూపుమాపుటకు యువకులంతా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు కొడారి రవి రాష్ట్ర నాయకులు ఆరెపల్లి బాబు సీనియర్ నాయకులు బాణాల శ్రీనివాస్ మంద ప్రభాకర్,సంకినేని కృష్ణా,చిలపాక బాబు, వేల్పుల శ్రీనివాస్ ఇస్రం కుమార్ కేశపాక బాబు మాదాసి తేజ మాదాసి రాజు మురళి భాస్కర్ శోభన్ రవీందర్ కృప నవీన్ రాజు రఘు ప్రవీణ్ రాజేష్ నరేష్ అరుణ్ మధు సాగర్ ఎలీషా దేవేందర్,కుమార్ ప్రతాప్ మాదాసి శ్రీను జాకోబు అనిల్ అశోక్ నాగరాజు స్వామి సూరి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు



# అలయ్ బలయ్ తో ముగిసిన రంజాన్ పండగా

**వరంగల్ ప్రతినిధి**
పవిత్ర రంజాన్ పండుగని పురస్కరించుకొని వరంగల్ పోర్ట్ రోడ్ లో ఉన్న ఈద్గాలో ముస్లిం సోదరులతో మత పెద్దలతో ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ముస్లిం సోదరులకు సోదరిమనులకు, మత పెద్దలకు రంజాన్ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు మంత్రి కొండా సురేఖ తెలియజేసారు.వారితో పాటు వరంగల్ జిల్లా యువజన నాయకులు మహమ్మద్ ఫరాజ్ ఉన్నారు ఈ యొక్క వేడుకలో జిల్లా అంతటా ఈద్గాలు మసీదులలో ప్రత్యేక ప్రార్థనల నడుమ రంజాన్ పండుగను సంబరంగా జరుపుకోవాలని ఈద్ ముబారక్ ఆత్మీయ శుభాకాంక్షలతో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.
రంజాన్ పండగను పిల్లా పెద్దల అందరూ కలిసిమెలిసి ఒకరికి ఒకరు అలై బలై తీసుకొని సంతోషంగా పండుగను జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు

## జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన బహుజన ఉద్యమకారులు



**వరంగల్ ప్రతినిధి :** ఆత్మకూరు మండల కేంద్రంలో అంబేద్కర్ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని జ్యోతిరావు పూలే దంపతుల చిత్రపటానికి పూలమాలలు వేస్తూ పండ్లు మిఠాయిలు పంపిణీ చేసుకొని జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ వాది బహుజన ఉద్యమకారులు పెరుమాండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే తను చదువు నేర్చుకుని తన భార్య అయిన సావిత్రిబాయి పూలే కి చదువు నేర్పించి ఈ దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్దినారు దేశంలో మొట్టమొదలు విద్యాలయాలు నిర్మించి స్త్రీలకు పేద మధ్యతరగతి ప్రజలకు విద్య లభించింది అంటే అది పూలే దంపతుల ప్రత్యేక శ్రద్ధ వలన సాధ్యం అయినది" అన్నారు జ్యోతిరావు పూలే ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చుకొని మనకు విద్య నేర్పిస్తుంటే అగ్రవర్ణ బ్రాహ్మణులు అనేకసార్లు పూలే దంపతుల పైన దాడులు చేయుచు పూలే దంపతులను అనేకమార్లు అవమానపరిచినారు అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో సంగె మంద రాజు కొమ్ముల ప్రభాకర్ మందా చంద్రమోహన్ పెరుమాండ్ల అనిత పెరుమాండ్ల స్వీటీ పెరుమాండ్ల శాన్వి, వెల్మకంటి కృపాకర్ ఉపాధ్యాయులు వందే శ్రీనివాస్ ప్రభుత్వ ఉపాధ్యాయులు ఆకుల తిరుపతి కొమ్ము రాణి సముద్రాల సాంబయ్య బాలబాలికలు మహిళలు విద్యార్థిని విద్యార్థులు మొదలగు తదితరులు పాల్గొన్నారు

## ఉస్మానియా విద్యార్థులకు మెరుగైన మెస్ సౌకర్యాలు కల్పించడంలో ఓయు అధికార యాత్రంగం విఫలం.. అలివేలి రాజు స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్



**ఓయూ:** ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడం లో ఓయూ అధికారులు శ్రద్ధ చూపకపోవడంతో యావత్ విద్యార్థిలోకన్ని అంత బాధకు గురిచేస్తుంది.మారు మూల గ్రామాల నుండి విద్యను అభ్యసించడానికి యూనివర్సిటీకి వస్తె తినడానికి సరియిన తిండి లేక విద్యార్థులు సతమతం అవుతున్నారు..చదువుకోవడానికి యూనివర్సిటీకి వచ్చిన విద్యార్థులు మెస్ సౌకర్యాలు బాగాలేవు అని రోడ్లు ఎక్కి ధర్నాలు,రాస్తారోకోలు, చేసే పరిస్థితి ఓయూ అధికారులు విద్యార్థులకు ఇస్తున్న బహుమానం.ప్రతి రోజు విద్యార్థులు తినే అన్నంలో పురుగులు, సాంబర్లో, కూరల్లో, బొద్దింకలు,బలుళ్ళు,వస్తున్నాయని మొరబెట్టుకున్న పట్టించుకునే నాధుడు కరువయ్యాడు..మొన్నటికి మొన్న లేడీస్ హాస్టల్ వసతి గృహంలో తినే అన్నంలో, కూరల్లో పురుగులు వచ్చాయని నాణ్యమైన భోజనం పెట్టాలని రోడ్డు ఎక్కి అధికారులను నిలదీసిన ఘటన మరువకముందే %జ% , మానేరు,న్యూ గోదావరి హాస్టల్లో విద్యార్థులు చీఫ్వార్డెన్ ఆఫీస్ ముందు బైఠాయించి నాణ్యమైన భోజనం , మౌలిక వసతులు కల్పించలాని ధర్నాకి దిగారు.నిన్నటికి నిన్న %దీజుణ% హాస్టల్లో తినే టిఫిన్ లో బల్లి వచ్చిందని ఆధారాలతో విద్యార్థులు చీఫ్వర్డెన్ మరియు ప్రిన్సిపాల్ దగ్గరకి వచ్చి ధర్నా నిర్వహించారు..ఇప్పటికైనా ఓయూ అధికారులు విద్యార్థులపై శ్రద్ధ చూపించి మెరుగైన మెస్ సౌకర్యాలు కల్పించాలి. విద్యార్థుల నెల సారి మెస్ ఫీజులు ఏమో 3 వేలకు ఆ పైగా, బయట ప్రైవేటు హాస్టల్లో కూడా ఆ డబ్బులకు సరియైన తిండి పెడుతారని విద్యార్థులు వాపోతున్నారు..ఆ డబ్బులు చెల్లించిన కూడా విద్యార్థులకు మెరుగైన ఆహార వసతులు కల్పించడంలో అధికార యంత్రాంగం నిద్రపోయినట్లు ప్రవర్తించడం సిగ్గు చేటు. అని ఆయన ప్రశ్నించారు.ఇప్పటికైనా విద్యార్థులను పట్టించుకుని మెరుగైన మెస్ వసతులు కల్పించాలని కోరుతున్నాం ..

## చలివేంద్రాల ఏర్పాటు

# అభినందనీయం

వడ్డేపల్లి రాజేశ్వర్ రావు




**కూకట్ పల్లి...** గురువారం బాలానగర్ డివిజన్ లో బాలానగర్ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన, చలివేంద్రాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తీవ్ర ఎండల నేపథ్యంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం మజ్జిగను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ రెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాల్లో క్రికెట్ అభివృద్ధికి తొలి అడుగు

**ఈ నెల 20 నుంచి హెచ్‌సీఏ సమ్మర్ క్యాంప్‌లు**

**25 కేంద్రాల్లో 30 రోజుల పాటు ఉచితంగా క్రికెట్ శిక్షణ**

**హెచ్‌సీఏ అధ్యక్షుడు అర్శనపల్లి జగన్‌మోహన్ రావు వెల్లడి**




**హైదరాబాద్ :**

హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) ఆధ్వర్యంలో మెగా సమ్మర్ క్రికెట్ క్యాంప్‌లు నిర్వహిస్తున్నారు. తెలంగాణ జిల్లాల్లో క్రికెట్ అభివృద్ధికి కట్టుబడుతూ, పేద క్రికెటర్ల కోసం హెచ్‌సీఏ చరిత్రలో తొలిసారి వేసవి శిక్షణ శిబిరాల నిర్వహణకు సిద్ధమవైంది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 25 కేంద్రాల్లో 30 రోజుల పాటు కనీసం 2500 మంది క్రికెటర్లకు నిపుణులైన కోచింగ్ సిబ్బందితో ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నారు. హెచ్‌సీఏ శిక్షణ శిబిరంలో ఉచిత క్రికెట్ శిక్షణ కోసం ఈ నెల 15 నుంచి ఔత్సాహిక క్రికెటర్లు పేర్లు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. మేరకు హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో హెచ్‌సీఏ అధ్యక్షుడు అర్శనపల్లి జగన్‌మోహన్ రావు వెల్లడించారు. హెచ్‌సీఏ అపెక్స్ కౌన్సిల్ సభ్యులు దేవరాజు, దల్జీత్ సింగ్, శ్రీనివాసరావు, బసవరాజు, సునీల్ అగర్వాల్, సీఈవో సునీల్ మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

**ప్రతి జిల్లాకు రూ. 15 లక్షలు :**

తెలంగాణ జిల్లాల్లో క్రికెట్ అభివృద్ధికి హెచ్‌సీఏ కట్టుబడి ఉంది. వేసవి శిక్షణ శిబిరాల నిర్వహణ కోసం ప్రతి జిల్లా క్రికెట్ సంఘానికి ఇప్పటికే రూ. 15 లక్షల నిధులు విడుదల చేశాం. ప్రతి జిల్లాలో మూడు కేంద్రాల్లో క్రికెట్ క్యాంప్ నిర్వహిస్తున్నాం. ప్రతి శిక్షణ కేంద్రానికి రూ. 5 లక్షలు వెచ్చించనున్నాం. ప్రతి శిక్షణ కేంద్రంలో 80-100 మంది వరకు ప్రవేశాలు ఇవ్వనున్నాం. శిక్షణ సమయంలో 30 రోజుల పాటు క్రికెటర్లకు పౌష్ఠికాహారం సైతం అందించనున్నాం. వేసవి శిక్షణ శిబిరాలను దీర్ఘకాలంలో క్రికెట్ అకాడమీలుగా రూపుదిద్దనున్నాం. ఏ జిల్లాలోనైనా నిపుణులైన కోచ్‌లు, ఫిజియోలు అందుబాటులో లేకుంటే.. హెచ్‌సీఏ ఆధ్వర్యంలో ఎన్ఐఎస్ కోచ్‌లు, ఫిజియోలను జిల్లా కేంద్రాలకు పంపిస్తాం. సమ్మర్ క్యాంప్ అనంతరం జిల్లా జట్లను ఎంపిక చేసి హైదరాబాద్‌లో జిల్లాల క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించాం. జింఖానా తరహా క్రికెట్ మైదానాలను హైదరాబాద్‌లో మరో నాలుగు ఏర్పాటు చేసేందుకు హెచ్‌సీఏ ఆలోచన చేస్తుంది.

**విద్యుత్ సమస్యకు పరిష్కారం :**

ఉప్పల్ స్టేడియం విద్యుత్ సమస్యకు హెచ్‌సీఏ పాలకమండలి పరిష్కారం తీసుకొచ్చింది. హెచ్‌సీఏ ఎన్నడూ విద్యుత్ బకాయిలు పడలేదు. రూ.1.67 కోట్లకు సంబందించిన నోటీసులు కేవలం సర్ చార్జీలకు సంబంధించిన అంశం. సర్‌ఛార్జీలపై మినహాయింపు కోసం గత హెచ్‌సీఏ పాలకమండలి ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపింది. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి క్రీడల పట్ల ఔత్సాహికంగా ఉన్నారు. దీంతో మేము సైతం సర్‌ఛార్జీల మాఫీ కోసం సీఎంతో సంప్రదింపులు జరపాలని అనుకుంటున్న తరుణంలో విద్యుత్ శాఖ అధికారులు మ్యాచ్‌కు ముందు ఎటువంటి సమాచారం లేకుండా విద్యుత్ సరఫరా నిలిపివేశారు. ఇది పూర్తిగా ఊహించని పరిణామం. సీఏంఓ అధికారులు, విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల చొరవతో ప్రస్తుతం ఈ సమస్యకు పరిష్కారం లభించింది. హెచ్‌సీఏ ఇప్పటికే తక్షణ చెల్లింపుగా రూ. 15 లక్షలు జమ చేసింది. మిగిలిన మొత్తాన్ని మూడు నెలల్లో మూడు విడతలుగా చెల్లించేందుకు అంగీకారం కుదిరింది. ఇక నుంచి ఉప్పల్ స్టేడియానికి విద్యుత్ సరఫరా అంశంలో ఎటువంటి అంతరాయం ఉండబోదు.

**ఉప్పల్ స్టేడియం ఆధునీకరణ :**

ఉప్పల్ స్టేడియం తెలంగాణకు గర్వకారణం. కాలానుగుణంగా స్టేడియాన్ని ఎప్పటికప్పుడు ఆధునీకరిస్తూనే ఉన్నాం. 2023 ఐసీసీ వరల్డ్‌కప్ సమయంలో స్టేడియంలో నూతన పైకప్పు, సీటింగ్, ఫ్లడ్‌లైట్లు ఏర్పాటు చేశారు. స్టేడియం లోపల ప్రేక్షకుల సౌకర్యం కోసం టాయిలెట్లు, కార్పోరేట్ బాక్స్ రూమ్‌లు, జనరల్ స్టాండ్స్, లిఫ్టులు, లాంజ్‌లను ఆధునీకరించాల్సి ఉంది. దీని కోసం ఇప్పటికే ప్రణాళికలు రూపొందించాం. ఐపీఎల్ సీజన్ ముగిసిన అనంతరం ఉప్పల్ స్టేడియం ఆధునీకరణ పనులు మొదలుపెట్టనున్నాం. ఉప్పల్ స్టేడియం ప్రస్తుత సామర్థ్యం 39 వేలు. అవసరమైతే స్టేడియం సీటింగ్ సామర్థ్యం పెంపు అంశం సాధ్యాసాధ్యాలపై ఇంజనీరింగ్ నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకునే యోచనలో అపెక్స్ కౌన్సిల్ ఉంది. హైదరాబాద్‌లో క్రికెట్ మ్యాచ్‌కు ఉన్న డిమాండ్ దృష్ట్యా కనీసం లక్ష మంది సామర్థ్యంతో కూడిన స్టేడియం అవసరం. అన్నీ అనుకూలిస్తే హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ మరో నూతన స్టేడియం నిర్మాణానికి సైతం సిద్ధంగా ఉంది.

# ఎపిని దుర్మార్గ పాలన నుంచి రక్షించుకోవాలి


**రాక్షస పాలనకు చరమగీతం పాడాల్సిందే**

**చెత్తమీదా పన్ను వేసిన ఘనుడు జగన్**

**అధికారంలోకి రాగానే మెగా డిఎస్సీ నిర్వహిస్తాం**

**అంబాజీపేల ప్రచారంలో చంద్రబాబు నిప్పులు**





**అంబాజీపేట,ఏప్రిల్11:** దుర్మార్గమైన వైసీపీ ప్రభుత్వం నుంచి ఏపీని కాపాడటానికే తెలుగుదేశం - జనసేన - బీజేపీ మూడు పార్టీలు కలిసి ఏపీ సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేస్తున్నాయని తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఐదేళ్ల రాక్షస పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. వైసీపీ పాలనలో నిత్యావసర వస్తువుల ధరలు, పన్నులు పెంచారని మండిపడ్డారు. చెత్త మీద కూడా పన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రి జగన్ అని ఎద్దేవా చేశారు.గురువారం నాడు అంబాజీపేటలో చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభలో వైసీపీ ప్రభుత్వం, సీఎం జగన్ పై చంద్రబాబు తీవ్ర విమర్శలు గుప్పించారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలను ఆర్థికంగా బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు. మంచి నీళ్లు అడిగితే కోనసీమ వాసులు కొబ్బరి నీళ్లు ఇచ్చే మంచి సంస్కరం ఇక్కడ ఉందని కానీ కోనసీమ జిల్లాలో ప్రజల మధ్య విద్వేషం రెచ్చగొట్టేలా జగన్ కుట్రలు పన్నారని ధ్వజమెత్తారు. గన్ ఒక్క డీఎస్సీ ఇవ్వలేదని , ఉద్యోగాలు ఊసేలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ అన్ని రంగాలను కోలుకోలేని దెబ్బ తీశారని ఆందోళన వ్యక్తం చేశారు. పోలీసులకు ఇవ్వాల్సిన నిధులను ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. దళితులకు సంబంధించిన 27 సంక్షేమ పథకాలు జగన్ రద్దు చేశారని విరుచుకుపడ్డారు. దళితులకు విదేశీ విద్య రద్దు చేశారన్నారు. 6 వేల మంది దళితులపై కేసులు పెట్టారని వాపోయారు. మోసానికే బ్రాండ్ అంబాసిడర్ జగన్.. ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో చెప్పగలరా?అని ప్రశ్నించారు. 186 మంది దళితులను హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదిగలకు ఎమ్మెల్సీ ఇచ్చి సామాజిక న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. కాపులకు న్యాయం చేస్తామని మాటిచ్చారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో వరదల సమయంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపడతామని చెప్పారు. కొబ్బరి పరిశ్రమలు ఏర్పాటుచేసి పూర్వ వైభవం తీసుకువస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఈ ఎన్నికలు లాంఛనమే.. కూటమే గెలుస్తుందని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. కూటమి అధికారంలోకి రాగానే తొలి సంతకం మెగా డీఎస్సీపైనే అని స్పష్టం చేశారు. రాష్ట్రానికి ఇది చాలా కీలక సమయం.. ఐదేళ్ల నరకానికి, సంక్షోభానికి, సమస్యలకు చెక్ పెట్టే సమయం వచ్చిందన్నారు. చట్టబద్ధంగా కులగణన చేపడతాం. బీసీలకు న్యాయం చేసే బాధ్యత తీసుకుంటా. సబ్ ఎ÷-లాన్ ద్వారా బీసీలను ఆర్థికంగా పైకి తీసుకొస్తాం. స్థానిక సంస్థల్లో బీసీలకు 34శాతం రిజర్వేషన్లు తీసుకొస్తాం. ఆదరణ పథకం కింద రూ.5వేల కోట్లు ఖర్చు చేస్తాం. చట్టసభల్లో బీసీ రిజర్వేషన్ల కోసం పోరాడుతాం. వరికి గిట్టుబాటు ధర కల్పిస్తాం, కొబ్బరి ఆధారిత పరిశ్రమలను అభివృద్ధి చేస్తాం. వైకాపా పాలనలో ఏ ఒక్క కుటుంబానికి న్యాయం జరగలేదు. సిద్ధం.. సిద్ధం అంటున్న వారికి యుద్ధం ఇద్దామని పవన్ చెప్పారు. మూడు జెండాలు వేరైనా లక్ష్యం ఒక్కటే. రాష్ట్రాన్ని నిలబెట్టేందుకు ప్రజలు సహకరించాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు

# తప్పులు చేసిన అధికారులు తప్పించుకోలేరు

## మాజీ మంత్రి దేవినేని ఉమ హెచ్చరిక

**అమరావతి,ఏప్రిల్11:** ఎన్నికల కోడ్ కాకుండా వైకాపా కోడ్ అమలు చేస్తే .. తప్పులు చేసిన అధికారులు మూల్యం చెల్లించుకుంటారని తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అధికారులు ఎన్నికల కోడ్ అమలు చేయాలని కోరారు. ఇప్పటికే ఒక ఐజీ, ముగ్గురు కలెక్టర్లను ఎన్నికల బాధ్యతల నుంచి తొలగించారని గుర్తు చేశారు. సజ్జల భార్గవరెడ్డి నేతృత్వంలో తాడేపల్లిలో ఫేక్ ఫ్యాక్టరీ నడుస్తోందని, నెక్స్ట్ స్పేస్ భవనంలో ఫేక్ వార్తల్ని సృష్టిస్తున్నారని ఆరోపించారు.

‘ సిట్, సీఐడీ కార్యాలయాల్లోని హెరిటేజ్, చంద్రబాబు కేసు, ఇన్నర్‌రింగ్‌రోడ్డు కేసు పత్రాలు తగులబెట్టించారు. పత్రాలు తగులబెట్టించిన అధికారి ఇప్పుడు అసోంకు బదిలీ అయ్యారు. వైకాపా బస్సు యాత్ర.. తుస్సు యాత్ర అయ్యింది. ఆ యాత్రకు ప్రజలెవరూ రావట్లేదు. నిన్న.. 'మేమంతా సిద్ధం' సభకు వెళ్లలేదని తండా వాసిని చితకబాదారు. రాష్ట్రంలో భయానక వాతావరణం సృష్టించాలని చూస్తున్నారు. తప్పుడు ప్రచారాలతో విషం చిమ్మేందుకు సజ్జల ప్రయత్నిస్తుంటే.. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ముందుకెళ్తోంది‘ అని తెలిపారు.

## రంజాన్ పండుగ సందర్భంగా రాష్ట్ర ఫైనాన్షియన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన యువజన నాయకుడు



**వరంగల్ ప్రతినిధి** ఉపవాసం విరమించడాన్ని ఇఫ్తార్ గా పిలుస్తారు. ప్రస్తుత కాలంలో ఇఫ్తార్ విందులు చాలా మంది రాజకీయ నాయకులు, ప్రముఖులు ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తూ ఉంటారు. అయితే సాధారణ రోజా ఉండే వాళ్ళు ఉపవాస దీక్ష ముగియగానే తాము తెచ్చిన ఆహారాన్ని అందరికీ పంచుతారు. ఇలా ఒకరికి ఇవ్వడంలో గొప్పదనాన్ని తమ మతంతో చాటి చెబుతారు. ఉపవాసం విరమించడాన్ని ఇఫ్తార్ గా పిలుస్తారు.అలాగే గురువారం దేశవ్యాప్తంగా రంజాన్ పండుగ పర్వదినం జరుపుకున్నారు ఈ పండుగను పురస్కరించుకొని వరంగల్ మాజీ ఎంపీ రాష్ట్ర ఫైనాన్షియన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య రంజాన్ పండుగ పర్వదినం సందర్భంగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు మహమ్మద్ ఫరాజ్ ను తన స్వగృహం నందు రంజాన్ పండుగ పర్వదినం పురస్కరించుకొని విందు కొరకు ప్రత్యేకంగా ఆహ్వానించారురాజకీయ నాయకులు ప్రముఖులు ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నడం జరిగింది ఈ సందర్భంగా ఫరాజ్ రాజయ్యను మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సన్మానించడం జరిగిందని తెలిపారు

# జగన్‌ను నమ్మితే గోదావరే గతి

**రాష్ట్రంలో మైనార్టీలకు రక్షణ లేదు**

**నంద్యాల ఘటనే ఇందుకు నిదర్శనం**

**రంజాన్ ప్రార్థనల్లో పాల్గొన్న చంద్రబాబు**

**నిడదవోలు,ఏప్రిల్11:** వైకాపా అధికారంలోకి వచ్చాక మైనార్టీలపై ఎన్నో దాడులు జరిగాయని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో ఎవరికీ రక్షణ లేదని చెప్పారు. తమ ప్రభుత్వ హయాంలో మైనార్టీల సంక్షేమానికి ఎన్నో కార్యక్రమాలు అమలు చేశామన్నారు. నంద్యాల జిల్లాలో అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్య చేసుకునేలా వైకాపా నేతలు వేధించారు. సీఏఏకు మద్దతు తెలిపి మత విద్వేషాలను రెచ్చగొట్టేందుకు యత్నిస్తున్న వ్యక్తి జగన్. ఓట్ల కోసం ఆయన దొంగ జపం చేస్తున్నారు.. మోసపోవద్దని చంద్రబాబు సూచించారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో నిర్వహించిన రంజాన్ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. కఠోర క్రమశిక్షణతో ముస్లింలు రంజాన్ దీక్ష చేస్తారన్నారు. నిడదవోలులో వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. తెదేపా ప్రభుత్వ హయాంలో హైదరాబాద్, కర్నూలులో ఉర్దూ యూనివర్సిటీలు ఏర్పాటు చేశామని చంద్రబాబు గుర్తుచేశారు. కడప, విజయవాడలో హజ్ హౌస్ నిర్మించి యాత్రకు ఆర్థిక సహకారం అందించామన్నారు. రంజాన్ తోఫా ఇచ్చామని చెప్పారు. ముస్లింల వివాహానికి దుల్హన్ పథకం కింద ఆర్థిక సాయం అందజేశామని వివరించారు. మైనార్టీలకు జగన్ ఏమిచ్చారో సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ముస్లిం విద్యార్థులకు ప్రపంచంలో ఎక్కడైనా చదువుకునే అవకాశం ఇచ్చాం. విదేశీ చదువుల కోసం రూ.15లక్షలు ఇస్తే.. జగన్ ఆ పథకం ఆపేశారు. కడపలో హజ్ హౌస్ నిర్మాణం 90 శాతం మేం చేస్తే మిగిలిన 10 శాతం కూడా జగన్ పూర్తిచేయలేదు. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేందుకే మూడు పార్టీలు కలిశాయి. వైకాపా పాలనలో మైనార్టీలపై జరిగిన దాడులు కోకొల్లలు. నాలాంటివాడినే ఇబ్బందులకు గురిచేస్తున్నారు.. వారికి సామాన్యులు ఓ లెక్కా అని అన్నారు.

# కోనసీమను క్రోధసీమగా మార్చిన జగన్

**కలహాలు పెట్టి రాజకీయ పబ్బం**

**అంబాజీపేట సభలో పవన్ విమర్శలు**

**అంబాజీపేట,ఏప్రిల్11:** జగన్ మాఫియాను ఏపీ నుంచి తన్ని తరిమేస్తామని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. గురువారం నాడు అంబాజీపేటలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభలో వైసీపీ ప్రభుత్వం, సీఎం జగన్‌పై పవన్ తీవ్ర విమర్శలు గుప్పించారు. డొక్కా సీతమ్మ పుట్టిన నేల ఇదని చెప్పారు. పూలే జయంతి, ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ సీమగా ఉన్న కోనసీమను జగన్ కలహాల, కొట్లాట సీమగా చేశారని మండిపడ్డారు. రాజకీయ దురందురుడు చంద్రబాబు అని కొనియాడారు. కోనసీమలో క్రాప్ హాలిడే రాకుండా చూసుకుంటామని చెప్పారు. జగన్ కోనసీమకు ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. 2022 జూలైలో జగన్ పర్యటించి రూ. 30 కోట్లు హామీ ఇచ్చి ఒక్క రూపాయి కూడా ఎందుకు విడుదల చేయలేదని నిలదీశారు. ఆడబిడ్డలకు రక్షణ కల్పించలేని వైసీపీ ప్రభుత్వం మనకు అవసరం లేదని పవన్ కళ్యాణ్ అన్నారు.

# ఫేక్ ప్రచారాలతో వైకాపా దాడులు

## పరాజయ భయం వెన్నాడుతోందన్న లోకేశ్

**అమరావతి,ఏప్రిల్11:** వైకాపాను దారుణ పరాజయ భయం వెంటాడుతోందని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఎక్స్(ట్విటర్) వేదికగా విమర్శించారు. ఆ పార్టీ మూక ఓ వైపు ఫేక్ ప్రచారాలు, మరోవైపు దాడులకు తెగబడుతోందని ఆరోపించారు. ఒంగోలులో తెదేపా అభిమానులపై దాడి దుర్మార్గపు చర్య అన్నారు. సమతానగర్ కాలనీవాసులపై మాజీ మంత్రి, వైకాపా ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి గ్యాంగ్ దాడిని ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.

**Owner, Editor, Printed & Published :** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews.com .com, e-mail : quicktodaynews@gmail.com